# తానా పత్రిక

Telugu Association of North America

❖ Volume - 32 ❖ Issue - 12 ❖ March 2026





OWN AN
AWARD-WINNING FRANCHISE
bestbrains LEARNING CENTERS
NOW ENROLLING!
bestbrains
123-456-0000
bestbrains
123-456-0000
FREE Placement Test
Certified Teachers
Real Classroom Teaching
Non-Repetitive Curriculum
MATH
CODING
ABACUS
Entrepreneur
45TH ANNUAL
FRANCHISE 500
TOP LOW-COST
2024
With 200+ existing locations across the US, Canada & Australia. Find out how rewarding owning an education franchise in your local community can be.
bestbrains
LEARNING CENTERS

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

**A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID - 36-3060732**
**26233 Taft RD, Novi, MI  48374**

## ఉత్తర అమెరికా తెలుగు సంఘము

*Our Mission*

**"To identify and address social, cultural and educational needs of North American Telugu Community in particular and Telugu people in general"**


Volume-32 Issue-12
March 2026



*Editor*
**Sai Brahmanandam Gorti**
gorthib@gmail.com

*Associate Editor*
**Naveen Vasireddy** (India)
kathanaveen@gmail.com



The opinions expressed in TANA Patrika belong to the individual authors and do not necessarily reflect those of TANA or the Editorial Board.



*President*
**Naren Kodali**
703-371-5029; president@tana.org

*Executive Vice President*
**Srinivas Lavu**
(770) 329-5642; evp@tana.org

*Immediate Past President*
**Niranjan Srungavarapu**
(248) 342-6872; pastpresident@tana.org

*Secretary*
**Sunil Pantra**
(248) 469-2349; secretary@tana.org

*Treasurer*
**Venkata (Raja) Kasukurthi**
(201) 270-8648; treasurer@tana.oerg

*Joint Secretary*
**Lokesh Konidala**
(469) 585-9064; jointsecretary@tana.org

*Joint Treasurer*
**Rajesh Yarlagadda**
(919) 523-3028; jointtreasurer@tana.org

*Community Services Coordinator*
**Sai Bollineni**
(551) 689-1841; communityservice@tana.org

*Cultural Services Coordinator*
**Saisudha Paladugu**
(703) 282-7308; culturalservice@tana.org

*Women Services Coordinator*
**Sohini Ayinala**
(678) 720-8423; women@tana.org

*Special Projects Coordinator*
**Nagamalleswara Panchumarthy**
(60) 372-41437; specialprojects@tana.org

*International Coordinator*
**Krishna Prasad Sompally**
(617) 515-5149; internationalcoordinator@tana.org

*Sports Coordinator*
**Siva Linga Prasad Chava**
(240) 821-4255; sportscoordinator@tana.org

*Health Services Coordinator*
**Madhuri Yeluri**
980-322-5177; healthservices@tana.org

*Benefits Coordinator*
**Venkateswara Rao Singu**
(314) 680-8649; benefitscoordinator@tana.org

*Media Coordinator*
**Paramesh Devineni**
(860) 593-798; mediacoordinator@tana.org

*NRI Students Coordinator*
**Dr. Uma Aramandla Katiki**
(630)776 -9394; NRIstudentscoordinator@tana.org

*Social Welfare Coordinator*
**Suneel Devarapalli**
(404) 536-1183; socialwelfarecoordinator@tana.org

*Youth Coordinator*
**Srinivasa Rao Cherukuri**
(732) 331-4082; youthcoordinator@tana.org

*Education Coordinator*
**Venkata Rao Adusumalli**
(650) 440-2670; educationcoordinator@tana.org

*Regional Coordinators*

**Sudheer Chand Narepalepu -** New Jersey
**Srinivas Bharthavarapu -** New York
**Phani Kantheti -** Mid Atlantic
**Sudheer Kommi -** Capital
**Ravi Chandra Vadlamudi -** Appalachian
**Ramprasad Chilukuri -** North
**Pradeep Kumar Chandanam -** Ohio Valley
**Ravi Kumar Potla -** South Central
**Satish Kotapati -** DFW
**Hemakumar Gotti -** Southern California
**Mounika Manikonda -** New England
**Shekar Kollu -** Southeast
**Rama Krishna Vankina -** North Central
**Sudheer Unnam -** North West
**Sriram Sunkari -** North West




ముఖచిత్రం
చారి పి.ఎస్.


రైతులకు బ్యాటరీ స్ప్రేయర్లు, టార్పాలిన్‌ల పంపిణీ
17







తానా ఫౌండేషన్ కుట్టుమిషన్ల పంపిణీ
24

పాఠశాలలకు టార్పాలిన్‌ల పంపిణీ
28







ఛార్లెట్‌లో సిపిఆర్, ఎఇడి శిక్షణ
32

ఒహాయోలో వాలీబాల్ టోర్నమెంట్
40




## ఇంకా...


TANA Foundation Donation Form ... 06
Editorial ... 07
TANA Executive Committee ... 08
TANA Board of Directors ... 10
TANA Foundation ... 11
రైతులకు పవర్ స్ప్రేయర్లు, టార్పాలిన్లు ... 20
గుండె పదిలం... 'లీడ్ ద పాత్' వెబినార్ ... 38

వంశీ పొలమారిన జ్ఞాపకాలు
తాతబ్బాయిగారి టూరింగ్ టాకీస్ ... 42
కథ - తప్పిపోయిన కూతురు
- జి. లక్ష్మి ... 50
జ్ఞాపకాలు
ఒంటరితనం ఓ బ్యాడ్ హ్యాబిట్!!
- ఎ. జగన్నాథ శర్మ ... 57
సినిమా
2026కి ఎగనామం... 2027కి స్వాగతం
- జలపతి ... 62


KIRTILALS
Timeless craftsmanship.
A legacy that shines through generations
Visit our NJ Lounge at:
1000 Woodbridge Center Dr, Suite 100, Woodbridge, NJ 07095.
For any questions, please call 908-244-3300
www.kirtilals.com /kirtilalsonline
Scan to explore

# TANA FOUNDATION

*Division of Telugu Association of North America (TANA)*
*A not-for profit organization, Tax ID 36-3060732*

***To Donate or pledge please visit www.tana.org/donate or www.tanafoundation.org/donation or mail this form***

---

***We make a living by what we get; we make a life by what we give.***

## TANA FOUNDATION DONATION FORM

Name (First, Last): ____________________________________________

Address: ____________________________________________

Email Address:______________________________ Phone:______________________

I would like to sponsor the following:

- Orphanages: US$__________
- Vaaradhi US$__________
- Scholarships ($250 each): US$__________
- Eye Camp ($600)
  (Requires filling the sponsorship form on the web): US$__________
- Cancer Camp ($1500 each): US$__________
- Cleft Lip Surgeries ($250 each): US$__________
- Libraries ($500 each): US$__________
- Other (Specify) ______________________ US$__________

Frequency (Check one) : ☐ One time ☐ Monthly ☐ Yearly

Check Number: ____________________ (Payable to TANA Foundation)

Credit Card Number: ____________________________________________

Billing Address: ____________________________________________

CV Code: ________________

*Please mail the completed form to:*

**TANA Foundation**
**Treasurer**
26233 Taft Road,
Novi, MI 48374.

***For any questions or comments, please send an email to jaytalluri@gmail.com***



# సంపాదకీయం

తానా సభ్యులకు, తానాపత్రిక పాఠకులకు, శ్రేయోభిలాషులకు శ్రీ పరాభవ నామ సంవత్సర శుభాకాంక్షలు.

పరాభవ వస్తూనే యుద్ధాన్ని ప్రపంచంమీదకి తీసుకొచ్చింది. ప్రపంచమంతా యుద్ధాల మయం అయిపోయింది. ఈ యుద్ధాలు ఎన్నాళ్లు సాగుతాయో తెలీకుండాపోతోంది. ఏ యుద్ధం ఎక్కడ జరిగినా కష్టాలు, కడగండ్లు సామాన్య జనానికే. యుద్ధం లేని శాంతియుత ప్రపంచాన్ని ఇక మనం కలలోనే చూడాలేమో అనిపించేంతగా దేశాల మధ్య వైషమ్యాలు పెరిగిపోతున్నాయి. కనీసం ప్రజల మధ్యనైనా ఈ వైషమ్యాలు లేకుండా హాయిగా గడపగల రోజుల కోసం ఎదురుచూద్దాం! అందాక యుద్ధం ఆగాలని, శాంతి నెలకొనాలని మనస్ఫూర్తిగా కోరుకుందాం!

చాలాకాలంగా ప్రముఖ సినీ దర్శకులు, రచయిత వంశీ సినిమా జ్ఞాపకాలను ప్రచురించినట్లుగానే ఇటీవల కాలం నుంచి ఆయన జీవన జ్ఞాపకాలను 'పాలమారిన జ్ఞాపకాలు'గా ప్రచురిస్తున్నాం. ప్రత్యేకమైన శైలితో సాగే ఈ రచన తానా పాఠకులను ఆకట్టుకుంటుందని ఆశిస్తున్నాం.

తానా కార్యక్రమాలు అటు అమెరికాలోను, ఇటు రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమాల ద్వారా తెలుగు నేలపై తానా సుస్థిరంగా నిలబడుతుందనడంలో సందేహం లేదు.

తానాపత్రిక పాఠకులకు రంజాన్ శుభాకాంక్షలతోపాటు
రాబోయే శ్రీరామనవమి, ఈస్టర్ శుభాకాంక్షలు తెలియజేస్తూ...

ధన్యవాదాలతో...

సాయి బ్రహ్మానందం గొర్తి

# TANA EXECUTIVE COMMITTEE - 2025-2027



**Naren Kodali**
*President*



**Srinivas Lavu**
*Executive Vice President*



**Niranjan Srungavarapu**
*Past President*



**Sunil Pantra**
*Secretary*



**Venkata (Raja) Kasukurthi**
*Treasurer*



**Lokesh Konidala**
*Joint Secretary*



**Rajesh Yarlagadda**
*Joint Treasurer*



**Sai Bollineni**
*Community Service Coordinator*



**Saisudha Paladugu**
*Cultural Service Coordinator*



**Sohini Ayinala**
*Women Services Coordinator*



**Nagamalleswara Panchumarthy**
*Special Projects Coordinator*



**Krishna Prasad Sompally**
*International Coordinator*



**Sivalinga Prasad Chava**
*Sports Coordinator*



**Madhuri Yeluri**
*Health Services Coordinator*



**Venkateswara Rao Singu**
*Benefits Coordinator*



**Paramesh Devineni**
*Media Coordinator*



**Dr. Uma Aramandla Katiki**
*NRI Students Coordinator*



**Suneel Devarapalli**
*Social Welfare Coordinator*



**Srinivasa Rao Cherukuri**
*Youth Coordinator*




**Venkata Rao Adusumalli**
*Education Coordinator*


# REGIONAL COORDINATORS


**Sudheer Chand Narepalepu**
*New Jersey*


**Srinivas Bharthavarapu**
*New York*


**Phani Kantheti**
*Mid Atlantic*


**Sudheer Kommi**
*Capital*


**Ravi Chandra Vadlamudi**
*Appalachian*


**Ramprasad Chilukuri**
*North*


**Pradeep Kumar Chandanam**
*Ohio Valley*


**Ravi Kumar Potla**
*South Central*


**Satish Kotapati**
*DFW*


**Hemakumar Gotti**
*Southern California*


**Mounika Manikonda**
*New England*


**Shekar Kollu**
*South East*


**Ramakrishna Vankina**
*North Central*


**Sudheer Unnam**
*North West*


**Sriram Sunkari**
*North West*

# TANA BOARD OF DIRECTORS - 2025-2027




**Dr. Nagendra Srinivas Kodali**
*Director*



**Ravi Potluri**
*Director*



**Malli Vemana**
*Director*



**Hema C Kanuru**
*Director*



**Anil. C. Uppalapati**
*Director*



**Bharath Maddineni**
*Director*



**Janardhan Nimmalapudi**
*Director*



**Venkat Koganti**
*Director*



**Naren Kodali**
*President*
*Ex Officio Member*



**Niranjan Srungavarapu**
*Past President, EC*
*Ex Officio Member*



**Srinivas Lavu**
*Executive Vice President, EC*
*Ex-Officio Member*



**Sunil Pantra**
*Secretary*
*Ex Officio Member*



**Venkata (Raja) Kasukurthi**
*Treasurer*
*Ex Officio Member*

# TANA FOUNDATION 2025-2027



**Dr. Prasad Nalluri**
*Chairman*



**Bhakta Balla**
*Secretary*



**Srinivasa Oruganti**
*Treasurer*



**Naren Kodali**
*President (Ex-Officio)*



**Srinivasa Kukatla**
*Foundation Trustee*



**Raja Surapaneni**
*Foundation Trustee*



**Srinivas Yenduri**
*Foundation Trustee*



**Ramakrishna Chowdary Allu**
*Foundation Trustee*



**Suresh Puttagunta**
*Foundation Trustee*



**Sridhar Gottipati**
*Foundation Trustee*



**Srinivas Chand Gorrepati**
*Foundation Trustee*



**Sreekanth Doddapaneni**
*Foundation Trustee*



**Kiran Duggirala**
*Foundation Trustee*



**Trilok Kantheti**
*Foundation Trustee*



**Sateesh Kommana**
*Foundation Trustee*



**Tagore Mallineni**
*Foundation Trustee*



**Devendra R Lavu**
*Foundation Trustee*



**Satish Meka**
*Foundation Trustee*



**Madhukara B. Yarlagadda**
*Foundation Trustee*

# Brilliant Springs

## Skills today

## Confidence tomorrow

**Learning at Brilliant Springs is interactive, engaging, and practical.**



### Focus

- Coding
- Mental Math
- Maths (School)
- Science

Small class sizes
**Big results!**

**Contact us today**

info@brilliantsprings.com

www.brilliantsprings.com



# TANA KALASALA
## INDIAN DANCE AND MUSIC COURSES

In Affiliation with

**SRI PADMAVATI MAHILA VISVAVIDYALAYAM**
Tirupati, Andhra Pradesh, India
(Accredited by NAAC with "A" Grade)

## ADVANCED DIPLOMA COURSES IN DANCE & MUSIC

**KUCHIPUDI | BHARATANATYAM | CARNATIC VOCAL | VEENA**

**2025 - 2026 ACADEMIC YEAR | ADMISSIONS NOW OPEN**

**https://kalasala.tana.org/registration**

### PROGRAM HIGHLIGHTS

- University diploma course from a reputed University in Tirupati, India.
- Curriculum carefully designed keeping in mind the lifestyle and academic workload of kids in the USA
- Continue pursuing your passion with your Own Guru
- Continuous support to gurus and students with learning material for theory and practical exams

### BENEFITS TO GURUS

- Structured curriculum to support year long teaching for their students
- Opportunity to Promote their school's affiliation with reputed University
- Network with University faculty
- Affiliation with largest Indo-American non-profit Organization in North America, TANA
- Dedicated web page to promote gurus on TANA website
- Opportunities for their students to participate in any upcoming TANA events

**Structured learning to Enrich Your Inner Creativity and Passion for Dance and or Music**

**Dr. NAREN KODALI** President

KALASALA TEAM

**MALATHI NAGABHIRAVA - Chair** | **RAVINDRA CHITTURI - Co-Chair**

National Coordinators:

VENKAT AVIRNENI | RAMA PRATHIPATI | SWAROOP MANCHIKANTI

for More Details

visit : www.tana.org | email : kalasala@tana.org | Call : (612) 562-9924

# రైతు కోసం తానా

విత్తనం మొలకెత్తాలి...
చేనులో కలుపు పీకాలి...
పంటకు పట్టిన చీడను వదిలించాలి...
అకాల వర్షాలను తట్టుకోవాలి...
ధరల హెచ్చుతగ్గులు తట్టుకోవాలి...
సమాజానికి ఆహారం పెట్టాలి...
తాను మాత్రం ఆర్థికంగా, ఆరోగ్యంగా నష్టపోతూ
కూడా మనందరికీ ఆహారభద్రత కల్పిస్తున్న
రైతు కోసం మనం కూడా చిన్న సహాయం చేద్దాం.
రండి...
'రైతు కోసం తానా'లో భాగమవుదాం. ...
కృతజ్ఞతకు అర్థం చూపిద్దాం!

# ఉత్తర అమెరికా తెలుగు సంఘము
## TELUGU ASSOCIATION OF NORTH AMERICA

# రైతుకోసం తానా



SCAN FOR DONATION

**SUPPORT FARMERS WITH COST-EFFECTIVE, EASY-TO-USE LIGHTWEIGHT SPRAYERS AND PROTECTIVE KITS THAT ENHANCE CROP PRODUCTIVITY AND ENSURE THEIR HEALTH AND SAFETY.**



**PER EACH POWER SPRAYER WITH PROTECTIVE KIT $100**




**Donate: https://tana.org/donation/tana/80**

**RAJA KASUKURTHI**
TANA Secretary
Project Coordinator

**RAMANA ANNE**
Rythu Kosam Chair
(704) 245-3891

**Dr. JANAIAH KOTA, Ph.D**
Rythu Kosam Advisor
(614) 499-7733

**ANIL YALAMANCHILI**
Rythu Kosam Advisor
(216) 256-3821

**VENKAT KOSARAJU**
Rythu Kosam Co-Chair
(614) 535-7129

**PRASAD KOLLI**
Rythu Kosam Co-Chair
(402) 807-6162

**VEERALENIN THULLURI**
Rythu Kosam Co-Chair
(708) 528-9446

**PREM KONDREDDI**
Rythu Kosam Co-Chair
(201) 286-7760

**SRINIVAS CHOWDARY YALAMANCHI**
Rythu Kosam Co-Chair
(302) 753-4886

**SUDHAKAR BODDU**
Rythu Kosam Co-Chair
(770) 330-0827

# ఉత్తర అమెరికా తెలుగు సంఘము
## TELUGU ASSOCIATION OF NORTH AMERICA

# రైతుకోసం తానా
# TARPAULINS



SCAN FOR DONATION

**PER EACH TARPAULIN: $25**

"Support our farmers with multi-use “Tarpaulins” for sun drying and protect farm produce, inputs, and poultry shelters from natural calamities."





**Donate: https://tana.org/donation/tana/80**


**RAJA KASUKURTHI**
TANA Secretary
Project Coordinator

**RAMANA ANNE**
Rythu Kosam Chair
(704) 245-3891

**Dr. JANAIAH KOTA, Ph.D**
Rythu Kosam Advisor
(614) 499-7733

**ANIL YALAMANCHILI**
Rythu Kosam Advisor
(216) 256-3821

**VENKAT KOSARAJU**
Rythu Kosam Co-Chair
(614) 535-7129

**PRASAD KOLLI**
Rythu Kosam Co-Chair
(402) 807-6162

**VEERALENIN THULLURI**
Rythu Kosam Co-Chair
(708) 528-9446

**PREM KONDREDDI**
Rythu Kosam Co-Chair
(201) 286-7760

**SRINIVAS CHOWDARY YALAMANCHI**
Rythu Kosam Co-Chair
(302) 753-4886

**SUDHAKAR BODDU**
Rythu Kosam Co-Chair
(770) 330-0827




# తానా ఆధ్వర్యంలో 350 మంది రైతులకు బ్యాటరీ స్ప్రేయర్లు, టార్పాలిన్‌ల పంపిణీ

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ఆధ్వర్యంలో రైతులకు సహాయంగా 'రైతు కోసం' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు పది లక్షల రూపాయల విలువైన బ్యాటరీ ఆధారిత వ్యవసాయ స్ప్రేయర్లు మరియు టార్పాలిన్‌లను 350 మంది రైతులకు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమాన్ని తానా కోశాధికారి రాజా కసుకుర్తి ఆధ్వర్యంలో నిర్వహించగా, తానా అధ్యక్షుడు డా. నరేన్ కోడాలి మరియు ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ లావు అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమానికి గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు ముఖ్య అతిథిగా హాజరై రైతులకు పరికరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విదేశాల్లో ఉన్న తెలుగు ప్రజలు తమ స్వస్థల రైతుల కోసం ముందుకు వచ్చి సహాయం చేయడం అభినందనీయం అని పేర్కొన్నారు. తానా సంస్థ చేస్తున్న సేవలను ఆయన ప్రశంసించారు.

ఈ సందర్భంగా తానా కోశాధికారి రాజా కసుకుర్తి మాట్లాడుతూ, తానా సంస్థ ఎప్పుడూ తెలుగు ప్రజలకు సేవ చేయడాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తోందన్నారు. రైతుల శ్రమ దేశానికి పునాది అని పేర్కొంటూ, రైతులకు ఉపయోగపడే విధంగా వ్యవసాయ పరికరాలు అందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. విదేశాల్లో ఉన్న తెలుగు ప్రజల సహకారంతో ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో మరింత విస్తృతంగా చేపడతామని చెప్పారు. రైతులకు అవసరమైన సహాయం అందించేందుకు తానా ఎల్లప్పుడూ ముందుంటుందని ఆయన పేర్కొన్నారు.










ఈ కార్యక్రమంలో పొనుకు మాడు గ్రామ సహకార బ్యాంక్ అధ్యక్షుడు సుంకర రాజేష్, మాజీ గ్రామ అధ్యక్షుడు సుంకర రాజేంద్రప్రసాద్, గ్రామ పెద్దలు అల్ల సత్యనారాయణ, కొంజేటి సాంబ శివరావు, ఇతర గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రైతులు తానా అందించిన సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు. బ్యాటరీ ఆధారిత స్ప్రేయర్లు వ్యవసాయ పనుల్లో రైతులకు ఎంతో ఉపయోగపడతాయని, టార్పాలిన్‌లు పంటను వర్షం మరియు ఇతర వాతావరణ ప్రభావాల నుండి రక్షించడంలో సహాయపడ తాయని తెలిపారు. ❈







ఉత్తర అమెరికా తెలుగు సంఘము
Telugu Association of North America


ఉత్తర అమెరికా తెలుగు సంఘము
Telugu Association of North America


ఉత్తర అమెరికా తెలుగు సంఘము
Telugu Association of North America
JAIVARDHAN
20Ls
AGRICULTURAL SPRAYER






# వెయ్యిమంది రైతులకు పవర్ స్ప్రేయర్లు, టార్పాలిన్లు

పశ్చిమ గోదావరి జిల్లా తణుకు పట్టణంలో తానా ఆధ్వర్యంలో 'రైతు కోసం' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు వెయ్యిమంది రైతులకు 25 లక్షల రూపాయల విలువ గల పవర్ స్ప్రేయర్లు, తార్పాలిన్లు పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమం తానా ట్రెజరర్ రాజా కసుకుర్తి మార్గ దర్శకత్వంలో, తానా అధ్యక్షుడు డా. నరేన్ కొడాలి, ఎగ్జి క్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ లావు అభినందనలతో నిర్వహించబడింది.




ఈ కార్యక్రమానికి అప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజ నేయులు, తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ౘతులకు అవసరమైన వ్యవసాయ పరికరాలను అందిస్తూ తానా చేపడుతున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. ఈ సంద ర్భంగా మాట్లాడిన అతిథులు రైతులకు అవసరమైన పరికరాలు అందిస్తూ, రైతులకు మద్దతుగా నిలుస్తున్న తానా సేవలు ఎంతో అభినందనీయమన్నారు.

అలాగే ఇటీవల అమెరికాలో జరిగిన అల్బనీ అగ్ని ప్రమాదం సమయంలో తానా టీమ్‌స్క్వేర్ వెంటనే స్పందించి బాధిత విద్యార్థులకు అందించిన సహాయం గురించి కూడా ప్రస్తావిస్తూ తానా సేవాభావాన్ని కొని యాడారు.

ఈ సందర్భంగా తానా ట్రెజరర్ రాజా కసుకుర్తి మాట్లాడుతూ రైతులు దేశానికి అన్నదాతలు. రైతు కష్ట పడితేనే మనకు అన్నం దొరుకుతుంది. రైతులు అనేక







కష్టాలు ఎదుర్కొంటున్న ఈ పరిస్థితుల్లో వారికి కొంతైనా సహాయం చేయాలనే ఉద్దేశంతో తానా ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. రైతులకు అందిస్తున్న పవర్ స్ప్రేయర్లు, తార్పాలిన్లు వారి వ్యవసాయ పనులను సులభతరం చేస్తాయని ఆశిస్తున్నాం.

ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలను ఒకటిగా చేర్చి సమాజానికి తిరిగి ఇవ్వడం తానా లక్ష్యం. విద్య, ఆరోగ్యం, రైతుల సంక్షేమం వంటి అనేక రంగాల్లో








తానా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తోంది. రైతులు బలంగా ఉంటే దేశం బలంగా ఉంటుంది. రైతులకు ఉపయోగపడే కార్యక్రమాలను తానా భవిష్యత్తులో కూడా మరింత విస్తృతంగా చేపడుతుంది అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో తణుకు ప్రాంతానికి చెందిన పలువురు స్థానిక నాయకులు, రైతు సంఘాల ప్రతినిధులు, గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రైతులకు దన్నుగా ఉన్న తానా సేవలను స్థానిక ప్రజలు అభినందించారు. రైతులకు ఉపయోగపడే ఈ కార్యక్రమాన్ని రైతులు హర్షిస్తూ స్వాగతించారు.





ఉత్తర అమెరికా తెలుగు సంఘం
Telugu Association of North America

# పాఠశాల

మన తెలుగు మన పిల్లల కోసం

## ప్రాగ్దిశ వీణియపై - మయూఖ తంత్రులపై

తానా పాఠశాల వేదికగా.. విద్యార్థినీ విద్యార్థులచే
తేనెలొలికే మన మాతృభాష తెలుగు పాట / పద్యం / కథ / విభాగాలలో నిర్వహణ.
విద్యార్థుల తల్లిదండ్రులకు, ప్రవాస భారతీయులకు,
తెలుగు భాషాభిమానులకు **ఆత్మీయ ఆహ్వానము**

## భాషా కోవిదులు, కళా, సామాజిక రంగ ప్రముఖుల సమక్షంలో



గౌ॥ శ్రీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ గారు
పద్మ భూషణ్ పురస్కార గ్రహీత,
అధ్యక్షులు, విశ్వ హిందీ పరిషత్



శ్రీమతి చల్లా సత్యవాణి గారు
భారతీయం - అధ్యక్షులు
సంస్కృతీ ప్రచారకులు



డా॥ ప్రసాద్ తోటకూర గారు
తానా మాజీ అధ్యక్షులు
తానా ప్రపంచ సాహిత్య వేదిక

**Zoom వేదికగా** (అంతర్జాలము ద్వారా)

తేది : 22-03-2026 ఆదివారం
సమయం : 9-00 am Est

| | | |
|---|---|---|
| NAREN KODALI<br>President | SRINIVAS LAVU<br>EVP | BHANU MAGULURI<br>PAATASALA - CHAIR |
| PRASAD MANGINA<br>+1-408-499-6530 | RAO YALAMANCHILI<br>+1 (203) 815-7627 | RAJANI MARAM<br>+1 (301) 537-5001 |
| SRINIVASULU PANUGANTI<br>+1 (732) 925-9341 | SUNEEL DEVARAPALLI<br>+1 404-536-1183 | K. SEKHAR CHANDRA<br>+91 9030549211 |

# మహిళా సాధికారతకు తానా ఫౌండేషన్ అండ
## విజయవాడలో కుట్టుమిషన్ల పంపిణీ

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా)కి అనుబంధమైన తానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా సాధికారతను ప్రోత్సహించే లక్ష్యంతో 'Stitching Hope-Sewing Machines to Empower the Needy' కార్యక్రమాన్ని విజయవాడలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలకు వంద కుట్టు యంత్రాలను పంపిణీ చేశారు.

ఈ సేవా కార్యక్రమానికి తానా కోశాధికారి శ్రీ రాజా కసుకుర్తి ప్రాయోజకత్వం వహించగా, తానా అధ్యక్షుడు డా. నరెన్ కోడాలి, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ శ్రీనివాస్ లావు, తానా ఫౌండేషన్ చైర్మన్ డా. ప్రసాద్ నల్లూరి శుభాకాంక్షలు తెలియజేశారు.

విజయవాడలోని ఎన్.ఏ.సి కళ్యాణవేదిక, గురునానక్ కాలనీలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి విజయవాడ పార్లమెంట్ సభ్యులు శ్రీ కేశినేని చిన్నీ, విజయవాడ తూర్పు ఎమ్మెల్యే శ్రీ గద్దె రామ్మోహన్, టిడిపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ జెడ్పీ చైర్మన్ శ్రీమతి గద్దె అనురాధ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా పలువురు విజయవాడ కార్పొరేటర్లు, స్థానిక నాయకులు, సామాజిక కార్యకర్తలు మరియు మహిళలు కార్యక్రమానికి హాజరయ్యారు. తానా ఫౌండేషన్ సమాజసేవలో చేస్తున్న కార్యక్రమాలను ముఖ్య అతిథులు ప్రశంసిస్తూ, ముఖ్యంగా మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించే ఈ కార్యక్రమం ఎంతో ప్రేరణాత్మకమని అభినందించారు.








ఈ సందర్భంగా మాట్లాడిన తానా కోశాధికారి రాజా కసుకుర్తి ఈ కార్యక్రమం వెనుక ఉన్న లక్ష్యాన్ని వివరించారు.

'Stitching Hope - Sewing Machines to Empower the Needy' అనే ఈ కార్యక్రమం ద్వారా అవసరమైన వారికి ఉపాధి అవకాశాలు కల్పించడానికి తానా ఫౌండేషన్ చిన్న ప్రయత్నం చేస్తోందని తెలిపారు.

తానా ఫౌండేషన్ ఎప్పుడూ 'సేవే లక్ష్యం' అనే భావనతో పనిచేస్తుందని, అమెరికాలో ఉన్న తెలుగు ప్రజలను ఒకటిగా చేర్చి సమాజానికి తిరిగి ఇవ్వడం ప్రధాన లక్ష్యమని చెప్పారు. విద్య, ఆరోగ్యం, రైతుల సంక్షేమం, మహిళా సాధికారత వంటి అనేక రంగాల్లో తానా ఫౌండేషన్ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

"ఈ రోజు పంపిణీ చేస్తున్న కుట్టు యంత్రాలు కేవలం యంత్రాలు మాత్రమే కాదు. ఇవి ఆత్మవిశ్వాసానికి, ఆర్థిక స్వావలంబనకు, ఒక కుటుంబానికి కొత్త ఆశకు ప్రతీకలు," అని ఆయన పేర్కొన్నారు.

ఈ యంత్రాలను అందుకునే మహిళలు తమ ప్రతిభతో, కృషితో తమ కుటుంబాల జీవనోపాధిని మెరుగుపరుచుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఒక చిన్న అవకాశం కూడా చాలా పెద్ద మార్పును తీసుకురాగలదని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి




సహకరించిన తానా ఫౌండేషన్ నాయకత్వానికి, స్థానిక నిర్వాహకులకు, మరియు వాలంటీర్లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాల్లో భాగం కావడం తనకు గర్వకారణమని అన్నారు.

### ముఖ్య అతిథుల అభినందనలు

ఈ సందర్భంగా మాట్లాడిన ఎంపీ కేసినేని చిన్నీ, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, గద్దె అనురాధ తానా ఫౌండేషన్ సేవలను ప్రశంసిస్తూ, మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

విదేశాల్లో ఉన్నప్పటికీ భారతదేశంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న తానా ఫౌండేషన్ సేవా






స్ఫూర్తి అభినందనీయం అని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని కుట్టు యంత్రాలను స్వీకరించారు. ఈ యంత్రాల ద్వారా తమ కుటుంబాల జీవనోపాధిని మెరుగు పరుచుకుంటామని వారు ఆనందం వ్యక్తం చేశారు.




ఉత్తర అమెరికా తెలుగు సంఘము
TELUGU ASSOCIATION OF NORTH AMERICA
TANA Mid Atlantic
ఉగాది
తెలుగు నూతన సంవత్సర వేడుకలు
Date : March 28th, 2026
Time : 4 PM to 10 PM
SAVE
THE DATE
Venue : West Chester East High School
450 Ellis Ln, West Chester, PA 19380
Grand Sponsor
TSK
Telangana
Spice Kitchen
EXTON || NORRISTOWN
Anirudh Suswaram
Indian Idol Finalist
International Women's Day
GIVE
TO GAIN
Contact : Phani Kantheti
(610) 620 - 4135

# పాఠశాలలకు తానా టార్పాలిన్‌ల పంపిణీ
# పాల్గొన్న తానా ట్రెజరర్ రాజా కసుకుర్తి

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ఆధ్వర్యంలో గ్రామీణ విద్యార్థుల విద్యాసౌకర్యాలను మెరుగు పరచడానికి పాఠశాలలకు టార్పాలిన్‌ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం పిఎం శ్రీ జడ్.పి. హైస్కూల్ ప్లస్ కొప్పాకలో జరిగింది. తానా న్యూజెర్సీ రీజినల్ కోఆర్డినేటర్ శ్రీ సుధీర్ నరేపలుపు ప్రాయోజకత్వం వహించగా, తానా కోశాధికారి శ్రీ రాజా కసుకుర్తి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి తానా అధ్యక్షుడు డా. నరెన్ కోడాలి, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ లావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కొప్పాక హైస్కూల్ పరిసర ప్రాంతాల్లోని 16 పాఠశాలలకు టార్పాలిన్‌లు అందజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు పాఠశాల సమావేశాలు, బహిరంగ తరగతులు, ఇతర కార్యక్రమాల సమయంలో నేలపై కూర్చోవాల్సిన పరిస్థితులు ఉండటంతో, ఈ టార్పాలిన్‌లు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడనున్నాయి.

కొప్పాక, అంకన్నగూడెం, కొప్పాకగూడెం, సింగవరం, పెదకడిమి, అమ్మపాలెం, భోగాపురం, దుగ్గిరాల, పినకడిమి, వంగూరు, లక్ష్మీపురం, రామచంద్రపురం తదితర గ్రామాల ఉన్నత పాఠశాలలు మరియు ప్రాథమిక పాఠశాలలు ఈ కార్యక్రమం ద్వారా లబ్ధి పొందాయి.

ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కర్రి శ్రీరామ్, ప్రధానోపాధ్యాయులు మట్టా రామకృష్ణ, టీచర్ మరియు కార్యక్రమ సమన్వయకర్త సునీత, అలాగే కొప్పాక మరియు పరిసర ప్రాంతాల పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన తానా కోశాధికారి రాజా కసుకుర్తి, గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడం తానా లక్ష్యాలలో ఒకటని తెలిపారు. పాఠశాలల్లో సమావేశాలు, బహిరంగ తరగతులు నిర్వహించే సమయంలో విద్యార్థులు నేలపై కూర్చోవాల్సిన పరిస్థితులు ఉన్నాయని, ఈ సమస్యను కొంతవరకు పరిష్కరించేందుకు టార్పాలిన్‌లను అందజేస్తున్నామని తెలిపారు.





ఈ సేవా కార్యక్రమానికి ప్రాయోజకత్వం వహించిన సుధీర్ నరేపలుపుకి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తానా నాయకత్వం ఎల్లప్పుడూ సేవా కార్యక్రమాలకు ప్రోత్సాహం అందిస్తున్నందుకు తానా అధ్యక్షుడు డా. నరేన్ కొడాలి, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ లావులకు ధన్యవాదాలు తెలి










కళావేదిక





పారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన కర్రి శ్రీరామ్, మట్టా రామకృష్ణ, సునీత, ఇతర ఉపాధ్యాయులకు ఆయన అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న పరిసర పాఠశాలల ఉపాధ్యాయులు తానా సేవలను ప్రశంసిస్తూ, ఈ టార్పాలిన్‌లు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. తానా నాయకత్వానికి, ప్రాయోజకుడు సుధీర్ నరేపలుపు, కార్యక్రమ నిర్వాహకుడు రాజా కసుకుర్తిలకు తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా తానా సంస్థ అమెరికాలో మాత్రమే కాకుండా భారతదేశంలో కూడా విద్య, రైతులు మరియు గ్రామీణ అభివృద్ధికి సేవలు అందిస్తూ ముందుకు సాగుతోంది.





# ఛార్లెట్‌లో సిపిఆర్, ఎఇడి శిక్షణ

## అరవైమంది హాజరు

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ఛార్లెట్ టీమ్, శ్రీ సాయి గురుదేవదత్త మందిరం మరియు 'హార్ట్‌సేఫ్ వర్క్‌ప్లేస్' సంయుక్త ఆధ్వర్యంలో నార్త్ కరోలినాలోని కాంకర్డ్‌లో సిపిఆర్, ఎఇడి శిక్షణ మరియు సర్టిఫికేషన్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి కమ్యూనిటీ నుండి అద్భుతమైన స్పందన లభించింది. సుమారు 60 మంది పాల్గొని, ప్రాణాలను రక్షించే ఈ కీలక నైపుణ్యాలను ఎంతో ఉత్సాహంతో నేర్చుకున్నారు. కబారస్ కౌంటీకి చెందిన మిస్టర్ మాథ్యూ ఈ శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. ఆయన తన విలువైన సమయాన్ని వెచ్చించి, సిపిఆర్ పద్ధతులు మరియు ఎఇడి పరికరాలను ఎలా ఉపయోగించాలో ప్రతి ఒక్కరికీ అర్థమయ్యేలా వివరించారు. ఆయన నైపుణ్యం, సహనం మరియు ప్రత్యక్ష ప్రదర్శనలు పాల్గొన్నవారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపాయి. అత్యవసర సమయాల్లో ప్రాణాపాయం నుండి ఒకరిని ఎలా కాపాడవచ్చో నేర్చుకునే అవకాశం లభించినందుకు అందరూ సంతోషం వ్యక్తం చేశారు.









తానా నాయకత్వం ఈ కార్యక్రమాన్ని ఇంత అర్థవంతంగా నిర్వహించినందుకు శిక్షకుడికి మరియు పాల్గొన్న వారందరికీ కృతజ్ఞతలు తెలిపింది.

తానా ప్రెసిడెంట్ డాక్టర్ నరేన్ కొడాలి, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ లావు తమ నిరంతర ప్రోత్సాహం మరియు నాయకత్వంతో ఇటువంటి ఆరోగ్య కార్యక్రమాలకు అండగా నిలుస్తున్నారు. హెల్త్ సర్వీసెస్ కోఆర్డినేటర్ మాధురి


WELCOME TO COMMUNITY BASED CPR AND FIRST AID
HANDS-ONLY CPR




WELCOME TO COMMUNITY BASED CPR AND FIRST AID
TELUGU ASSOCIATION OF NORTH AMERICA
CPR Training
& AED Training Progmram
HANDS-ONLY CPR





ఏలూరి ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేయగా, రవి (నాని) వడ్లమూడి (తానా అప్పలచియన్ రీజినల్ రిప్రజెంటేటివ్), నాగ పంచమర్తి (స్పెషల్ ప్రాజెక్ట్స్ కోఆర్డినేటర్), కిరణ్ కొత్తపల్లి (టీమ్ స్క్వేర్ చైర్), ఠాగూర్ మల్లినేని (ఫౌండేషన్ ట్రస్టీ) తమ మద్దతు మరియు మార్గదర్శకత్వాన్ని అందించారు.

యువ వాలంటీర్ కీర్తన కొత్తపల్లి ఈ కార్యక్రమంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొని తన వంతు సహకారాన్ని అందించారు. ఇది యువతరంలో ఉన్న సేవాభావాన్ని ప్రతిబింబించింది. తానా షార్లెట్ టీమ్ మరియు వాలంటీర్ల కృషిని, వారి టీమ్ వర్క్‌ను అందరూ ప్రశంసించారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా తానా ఆరోగ్య అవగాహనను పెంచడమే కాకుండా, అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడేందుకు అవసరమైన ధైర్యాన్ని, జ్ఞానాన్ని సామాన్యులకు అందిస్తూ తన సేవా నిరతిని చాటుకుంటోంది.

# ఉత్తర అమెరికా తెలుగు సంఘము

**TELUGU ASSOCIATION OF NORTH AMERICA**

శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య ఆశీర్వాదములతో **TANA NY** టీమ్

సంప్రదాయ **TTD** విధానంలో

# శ్రీ శ్రీనివాస కళ్యాణం

**(A Grand Community Celebration)**

నిర్వహిస్తోంది



## SHRI SRINIVASA KALYANAM

# SAVE THE DATE

**Date: Saturday, June 6, 2026**

**Time: 9:30 AM – 1:30 PM**

**Venue : AsaMai Hindu Temple, 80 E Barclay St, Hicksville, NY 11801**

ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి ఆశీర్వాదములు పొందాలని అందరిని హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నాము.

**Dr. NAREN KODALI**
President

**SRINIVAS BHARTHAVARAPU**
New York Regional Coordinator
(347) 668 - 9861

**NY Team**

SUCHARITA ANANTHANENI | RAJITHA KALLURI | JITHENDRA YARLAGADDA

DILIP MUSUNURU | PRASAD KOYI | SRINIVAS NADELLA

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

OUR MISSION: TO IDENTIFY AND ADDRESS SOCIAL, CULTURAL AND EDUCATIONAL NEEDS OF NORTH AMERICAN TELUGU COMMUNITY IN PARTICULAR AND TELUGU PEOPLE IN GENERAL

TELUGU ASSOCIATION OF NORTH AMERICA, INC.
TANA
Our Youth are Our Heritage
Est:1977
www.tana.org

# TANA ADVERTISING OPPORTUNITIES

## E - PATRIKA

| DESCRIPTION | 6-ISSUE | 12-ISSUE |
|---|---|---|
| FRONT INSIDE COVER PAGE | ~~$ 1,650~~ $825 | ~~$ 3,000~~ $1500 |
| BACK OUTSIDE COVER PAGE | ~~$ 1,650~~ $825 | ~~$ 3,000~~ $1500 |
| BACK INSIDE COVER PAGE | ~~$ 1,500~~ $750 | ~~$ 2,750~~ $1375 |
| FULL PAGE | ~~$ 1,250~~ $625 | ~~$ 2,300~~ $1150 |
| HALF-PAGE | ~~$ 650~~ $325 | ~~$ 1,200~~ $600 |

**Ugadi 2026 Special Discount**

**50% OFF**

**ON ALL 6-ISSUE & 12-ISSUE**

## WEEKLY NEWSLETTER

| 6 MONTHS | 12 MONTHS |
|---|---|
| ~~$1,650~~ $825 | ~~$3,000~~ $1500 |

## FOR MORE DETAILS PLEASE CONTACT:


**SUNIL PANTRA**
Secretary
(248) 469 - 2349

**RAJA KASUKURTHI**
Treasurer
(201) 270 - 8648

advertisements@tana.org




ఉత్తర అమెరికా తెలుగు సంఘము

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

Presents...

in association with TEST PREP PUNDITS

WE HELP YOU ACHIEVE THE BEST

# SAT TUTORING



REGISTRATION FEE $75 ONLY

All the funds will go for TANA Rythu Kosam

**WEEKLY 4 HOURS**

April 3rd to April 25th 2026

Every Friday & Saturday

- 8 Virtual Sessions
- 16 Hours of Teaching
- 2 Full length Practice Tests

## Tutors



**ANWAR**

Founder & CEO of Test Prep Pundits
AP Calculus AB/BC
Teacher
HISD Houston

**MATH TEACHER**



**Ms. Rana Koran**

National Board Certified English Educator
15+ years teaching experience in Las Vegas
Specialist in SAT/ACT Reading strategies
Expert in critical reading & comprehension

**ENGLISH TEACHER**



**Mr. Nabil**

SAT/ACT English Instructor
6+ years standardized test preparation
Writing & grammar specialist
Focus on high-score DSAT strategies

**ENGLISH TEACHER WRITING**

| | | | |
|---|---|---|---|
| Friday | April 3rd | Math 7.00 PM - 8.00 PM EST | English Reading 8.10 PM- 9.10 PM EST |
| Saturday | April 4th | Math 7.00 PM - 8.00 PM EST | English Reading 8.10 PM- 9.10 PM EST |
| Friday | April 10th | Math 7.00 PM - 8.00 PM EST | English Writing 8.10 PM- 9.10 PM EST |
| Saturday | April 11th | Math 7.00 PM - 8.00 PM EST | English Writing 8.10 PM- 9.10 PM EST |
| Friday | April 17th | English Writing 7.00 PM - 8.00 PM EST | English Reading 8.10 PM- 9.10 PM EST |
| Saturday | April 18th | English Writing 7.00 PM - 8.00 PM EST | English Reading 8.10 PM- 9.10 PM EST |
| Friday | April 24th | Math 7.00 PM - 8.00 PM EST | English Writing 8.10 PM- 9.10 PM EST |
| Saturday | April 25th | Math 7.00 PM - 8.00 PM EST | English Writing 8.10 PM- 9.10 PM EST |
| Sunday | April 26th | **Full Length Test** | **Full Length Test** |

- 6 Hours of Math
- 5 Hours of English Writing
- 5 Hours of English Reading

**Full Length Practice Test**
**April 1st 2026 Wednesday**

**Final full length Test on April 26, 2026 Sunday**

www.testpreppundits.com
(844) 383 - 7844
(713) 714 - 7347

**NAREN KODALI**
President

**RAJA KASUKURTHI**
Treasurer

**SRINIVAS LAVU**
EVP


**SUDHEER CHAND NAREPALUPU**
RR New Jersey

**SRINIVASA RAO CHERUKURI**
Youth Coordinator

**VENKATA RAO ADUSUMILLI**
Education Coordinator

# గుండె పదిలం... అవగాహనతోనే ఆరోగ్యం

## తానా - లీడ్ ద పాత్ వెబినార్ అద్భుత విజయం!





'మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది' అనే నినాదంతో ఫిబ్రవరి 'హార్ట్ హెల్త్ మంత్' సందర్భంగా తానా మరియు లీడ్ ద పాత్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన గుండె ఆరోగ్య అవగాహన సదస్సు విజయవంతమైంది. ఆదివారం జూమ్ వేదికగా జరిగిన ఈ కార్యక్రమంలో ప్రవాస భారతీయులు భారీ సంఖ్యలో పాల్గొని నిపుణులైన వైద్యుల సూచనలతో తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

### నిపుణుల అమూల్యమైన సూచనలు

దాదాపు రెండు గంటల పైగా సాగిన ఈ సెషన్‌లో వైద్యనిపుణులు గుండెజబ్బులు, వాటి నివారణోపాయాలపై సమగ్రంగా వివరించారు. డాక్టర్ వేమూరి మూర్తి కార్డియాక్ అరెస్ట్ (Cardiac Arrest) అంటే ఏమిటి? ఆ సమయంలో ప్రాణాలు కాపాడటానికి చేయాల్సిన CPR (Cardiopulmonary Resuscitation) విధానంపై


స్పష్టమైన అవగాహన కల్పించారు.

డాక్టర్ శ్రీని గంగసాని మారుతున్న జీవనశైలిలో హార్ట్ ఎటాక్ ప్రమాదాలు, ఇతర గుండె సంబంధిత సమస్యలు, వాటిని ముందస్తుగా గుర్తించే పద్ధతుల గురించి వివరించారు. అనంతరం ప్రేక్షకులు అడిగిన అనేక క్లిష్టమైన ప్రశ్నలకు ఆయన ఓపికగా సమాధానా లిచ్చారు. ఎన్నారైలకు ఆరోగ్యంపై అత్యద్భుతంగా అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించిన 'తానా ఎన్నారై స్టూడెంట్స్ కోఆర్డినేటర్ డాక్టర్ ఉమా కటికి' సదస్సు ఉద్దేశ్యాన్ని వివరిస్తూ కార్యక్రమాన్ని విజయ వంతంగా నడిపించారు.


తానా అధ్యక్షులు డాక్టర్ నరేన్ కోడలి, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ లావు ప్రసంగిస్తూ సమాజ శ్రేయస్సు కోసం ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు.

తానా ఫౌండేషన్ ట్రస్టీ సతీష్ మేకా తన వంతు సహకారాన్ని అందించి కార్యక్రమ విజయానికి తోడ్పడ్డారు. ప్రశ్నోత్తరాల సెషన్‌ను ప్రణతి కలిగొట్ల సమర్థవంతంగా సమన్వయం చేశారు.




ఇటీవలి కాలంలో జూమ్ వేదికగా జరిగిన అత్యంత విజయవంతమైన సెషన్లలో ఇది ఒకటిగా నిలిచింది. ఎన్ఆర్ఐలు తమ బిజీ షెడ్యూల్‌లోనూ దాదాపు 2 గంటల 15 నిమిషాల పాటు శ్రద్ధగా వైద్యుల మాటలను వినడం విశేషం.

కార్యక్రమం చివరలో డా. ఉమా కటికి ఇందులో పాల్గొన్న వైద్యులకు, తానా నాయకత్వానికి, లీడ్ ద పాత్ ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.



# ఒహాయోలో
# తానా వాలీబాల్ టోర్నమెంట్

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ఆధ్వర్యంలో ఒహాయో వ్యాలీ ప్రాంతీయ వాలీబాల్ టోర్నమెంట్ మార్చి 1న కొలంబస్‌లో ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగింది. తెలుగు యువత, క్రీడాకారులు, కుటుంబాలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. తానా అధ్యక్షుడు డా. నరేన్ కొడాలి, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ లావు నాయకత్వంలో తానా క్రీడా కార్యక్రమాలు దేశవ్యాప్తంగా విజయవంతంగా కొనసాగుతున్నాయి. జాతీయ క్రీడా సమన్వయకర్త శివ చావా మార్గదర్శకత్వంలో ఈ టోర్నమెంట్ సాగింది.

ఈ కార్యక్రమాన్ని ఓహియో వ్యాలీ ప్రాంతీయ ప్రతినిధి ప్రదీప్ చందనం సమన్వయం చేసి విజయ వంతంగా నిర్వహించారు. గత ఓహియో వ్యాలీ ప్రాంతీయ ప్రతినిధి శ్రీనివాస్ సంగ, శివ చావా, నాగేశ్వరరావు మన్నె, వీరప్రతాప్, శ్రీకాంత్ రెడ్డి చింతొళ్ళ, మనోజ్ సిరిగిరెడ్డి, చందు గుమ్మళ్ల, శ్రీకుమార్ కాసా,




రాఘవ శ్రీహరి, సురేష్ పార్వతి, రాజేష్, వీరేష్ విల్లిగడ్ల, శ్యామ్ దుద్దెల, విప్పల రెడ్డి, యశ్ కోసన మరియు తేజ తదితరులు హాజరై క్రీడాకారులను ప్రోత్సహించారు.

**డివిజన్-1**

**విజేతలు** - నైట్ ఫూరీస్ - కెప్టెన్ ప్రకాశ్ కటకం

**రన్నరప్** - క్లీవ్‌లాండ్ సెటిలర్స్ - కెప్టెన్ బాలా నెట్టెం

**డివిజన్-2**

**విజేతలు** - కెఎంఎ --- కెప్టెన్ హర్ష పొలవరపు

**రన్నరప్** - వాలీ ఏసెస్ - కెప్టెన్ రాంబాబు

విజేతలు మరియు రన్నరప్ జట్లకు ఆంధ్రా పీపుల్ ఆఫ్ సెంట్రల్ ఓహాయో స్థాపక సభ్యుడు నాగేశ్వరరావు మన్నె, మాజీ అధ్యక్షురాలు వాణి గడ్డె ట్రోఫీలు అంద జేశారు.

ఈ కార్యక్రమానికి శ్రీ సాయి బాబా దేవాలయం బోర్డు చైర్మన్ తేజో వట్టి, శ్రీ వెంకటేశ్వర దేవాలయం అధ్యక్షుడు వెంకట్ కుసుమాంచి, ఆంధ్రా పీపుల్ ఆఫ్ సెంట్రల్ ఓహియో మాజీ అధ్యక్షుడు సుధాకర్ అల్వాల, కమ్యూనిటీ నాయకులు శ్రీనివాస్ బొద్దు గారు, భరత్ జటప్రోలు తమ మద్దతు మరియు ప్రోత్సాహాన్ని అందిం చారు. ఈ సందర్భంగా ఓహియో వ్యాలీ ప్రాంతీయ ప్రతినిధి ప్రదీప్ చందనం తానా జాతీయ అధ్యక్షుడు డా. నరేన్ కొడాలి మరియు ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ లావులకు వారి ప్రోత్సాహం మరియు నిరంతర మద్దతుకు కృతజ్ఞతలు తెలిపారు. టోర్నమెంట్‌ను విజయ వంతంగా నిర్వహించడంలో కీలకపాత్ర పోషించిన సత్య నిమ్మల, గత ప్రాంతీయ ప్రతినిధి శ్రీనివాస్ సంగలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. స్నేహభావం, ఐక్యత, క్రీడాస్ఫూర్తిని పెంపొందించే లక్ష్యంతో తానా నిర్వహిస్తున్న ఇలాంటి కార్యక్రమాలు అమెరికాలోని తెలుగు సమాజాన్ని మరింత దగ్గర చేస్తున్నాయని నిర్వాహకులు పేర్కొన్నారు.


Telugu Association of North America
ఉత్తర అమెరికా తెలుగు సంఘము
TANA OHIO VALLEY


ఉత్తర అమెరికా తెలుగు సంఘము
TANA OHIO VALLEY
Telugu Association of North America
TANA
Est. 1977
www.tana.org
THE VOLLEYS


Telugu Association of North America
ఉత్తర అమెరికా తెలుగు సంఘము
TANA OHIO VALLEY
TANA
PRADEEP CHANDANAM
REGIONAL REPRESENTATIVE

ఘాటీ దిగిన మా కారు పైడాకులమామిడి అనే ఊళ్లోకొచ్చేకా, అక్కడ్నించి గోదావరి ఒడ్డుని ఆన్చి ఉన్న ఆ శివగిరి రేవు దగ్గరాగేటప్పటికి పొద్దోయింది.

తూర్పువేపున చంద్రుడు లేస్తుంటే పరిగెట్టుకుంటా మా కారు దగ్గరకొచ్చిన హరి అనే ఆ కుర్రోడు, “ఇవ్వేళా తంటికొండ సుబ్బారావు పడవ లేదండీ,” అన్నాడు.

“ముందే చెప్పేంగదా సుబ్బారావు పడవ కావాలనీ?” అంటా అరిచేడు మా చందమామ రాజు.





# తాతబ్బాయిగారి టూరింగ్ టాకీస్

"సోమరాజు అని ఆ సుబ్బారావుకన్నా బాగా నడప గలిగినోడు రేవులో ఉన్నాడు మీకోసం," అన్నాడు హరి.

కారు దిగిన మేమంతా రేవులో కట్టేసున్న ఆ నావ దగ్గరకెళ్లేటప్పటికి అరవయ్యేళ్లు పైబడ్డ ఆ సోమరాజు నిక్కరూ, నల్ల స్వెట్టరూ, పెరిగిన జుట్టూ తెల్లగెడ్డంతో నవ్వుతా, "రండి సారూ!" అంటున్నాడు.

మేమంతా ఎక్కుతుంటే కదలకుండా నావ అటు పక్క మొసం పట్టుకున్నాడు.

మాకు బాగా అలవాటుపడ్డ ఆ తంటికొండ సుబ్బారావుంటే బాగుండ్ను అనుకుంటా ఎక్కిన మాతో, "ఇంకా రావల్సినోళ్లెవరన్నా వున్నారాండీ?" అన్నాడు.

"లేరు," విసుగ్గానే అన్నాడు విజయ్‌బాబు.

"ఎగువకా, దిగువకాండీ?"

"ఎగువకే, సిరివాక."

స్టార్టయిన ఆ ఇంజను నావ మరి కదిలింది.

శీతాకాలం వెన్నెల గురించేం చెప్పాలింక. హాయి అంటే ఇదే అనిపించేలాగుంది. వెన్నెల్లో ఈ గోదావరి... ఎన్నాళ్ల గోదావరీ, ఎన్నేళ్ల గోదావరీ!

గోదారికి కుడిపక్కనున్న కొండమొదలు రేవుకి ముందు కనిపించే ఆ ఇసకతిప్పల దగ్గరాపమన్నాడా చందమామ రాజు.

సీసాల్తో దిగుతా, నావైపు చూసిన విజయ్, "మరైతే మీరు మాతో రానట్టేగా?" అన్నాడు.

"ఈ వెన్నెల్లో తిరుగుతుంటాంగానీ మీరెళ్లొచ్చెయ్యండి," అని నేననడం పూర్తవ్వకుండానే వెళ్లిపోతున్న వాళ్లనే చూస్తా నావేపు తిరిగినా సోమరాజు, "ఈ తిప్ప మీద మీరో పాట తీసేరు. పాదం గంగరాజుగారి లాంచీ మీకప్పుడు పనిచేసింది, గుర్తుందాండీ?" అన్నాడు.

"అవును. వయ్యారీ గోదారమ్మ... అన్న పాట... ఆ లాంచీ వాళ్లది గూటాల కదా?"

"అవునండి. ఆ లాంచీలో నేనూ పన్జేసేను. అయితే ఎర్రకృష్ణా, శ్రీరావులూ ఆళ్లూ మీతో కలివిడిగా ఉండే వోళ్లు. నేను మట్టుకెక్కడో మూలుండేవోడ్ని," అన్నాడు.

"ఔనా!" అంటా కాసేపు అదీఇదీ మాటాడుకున్నాకా, "మీరేం మారలేదండీ!" అన్నాడా సోమరాజు.

నవ్వేసిన నేను, "ఎలా పుట్టేడో అలాగే వుండే మనిషిలో మార్పు అన్నది ఉండదు సోమరాజూ," అన్నాను.

"మా తాతబ్బాయి కూడా అచ్చం ఇలాగే అనేవాడు."

"కరక్టుగానే అన్నాడు... ఎవరా తాతబ్బాయి. ఎక్కడుంటాడు?"

"నాలాంటోళ్లు ఎక్కడబడితే అక్కడుంటారు. తాతబ్బాయిలాంటోళ్లు ఎక్కడోగానీ ఉండరండీ," అంటా ఆ తాతబ్బాయి గురించి మాగొప్పగా చెప్పడంతో అదేదోలా అయిపోయిన నేను.

"నీ పడవ దిగి ఆ తిప్పమీది కెళ్లినోళ్లు తిరిగి రావడానికి రెండు గంటలైనా పడద్ది. ఈలోగా చెప్పు ఆ తాతబ్బాయి గురించి," అంటా ఇసకతిప్ప మీదికి జంప్ చేసి చతికిలబడి ఆ వెన్నెల్లో గోదావరిని చూస్తుంటే మరి మొదలెట్టేడా సోమరాజు.

*

కొవ్వూరునించి అప్పుడే వచ్చిన నారాయణమూర్తి దగ్గరకొచ్చిన రాజమ్మ, "మా ఆయన జాడేమన్నా తెల్సిందా మాయ్యగారూ?" అంది.

తెల్సిందన్నట్టు తలూపిన ఆ ముసలి నారాయణ మూర్తి, "నిన్న పొద్దున్న ఒక ఆడమనిషితో స్నానం చేస్తా మా కొవ్వూరు గోపాదాల రేవులో కనపడ్డాడు రాజమ్మా," అనాగి, ఆ ఎర్రగచ్చు అరుగుమీద చతికిలబడతా, "ఆడి దగ్గరకెళ్లిన నేను ఏరా రాజమ్మ నీకోసం చూస్తుంది ఎప్పుడొస్తావ్ మన గోకవరం," అన్నాను.

"తొందర్లో వస్తాలేగానీ, ఈ డబ్బులు తనకియ్యి పెదనాన్నా అంటా ఇచ్చేడు," అనందించేడా నారాయణ మూర్తి.

అందుకున్న రాజమ్మ ఇంటికొచ్చింది. బళ్లోకని బయల్దేరిన ఆ చిన్ని సోమరాజుగాడి దగ్గర పలకా కనిక పుల్లా తీసుకుని కిటికీ గూట్లో పెడ్తుంటే, "అదేంటమ్మా?" అన్నాడా రాజుగాడు.

ఏం మాట్లాడకుండా ఆ గోకవరంలో దాసరివారి వీధి చివరున్న కోమట్ల కాఫీ హొటేల్లో పనికి పెట్టొచ్చిందా సోమరాజుగాడ్ని.

*

వయసు ముప్పై అయిదేళ్లకి పైనే. ఎత్తుకి తగ్గట్టే పుష్టిగా వుండే ఆ తాతబ్బాయింకా పెళ్లి చేసుకోలేదుగానీ ముందు జుట్టు ఊడిపోయింది. బొంతవారి చెరువు ప్రాంతాల్లో వున్న ఆ టూరింగ్ టాకీస్‌లో ప్రొజక్టర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. ముఖం నిండా చిరునవ్వే. అతను కోపంగా చూడ్డం, మాటాడ్డం ఆ గోకవరంలో ఏ ఒక్కళ్లూ ఎరగరు.

అప్పుడే రాజమండ్రినించి వచ్చిన జగదేకవీరుడి కథ అనే ఎన్టీవోడి కొత్త సినిమా బాక్స్‌కి పూజ చేస్తున్న తాతబ్బాయి దగ్గరకి పరుగెట్టుకుంటా వచ్చిన ఆ టూరింగ్ టాకీస్ ఓనరు పెదసత్తెలు, "ఈ కొత్త సినిమా పోస్టర్లు ఈ చుట్టుపక్కల వూళ్లలోగాదు, మనూళ్లోనూ ఎక్కడా కనపట్టంలేదు తాతబ్బాయీ ఎనౌన్స్‌మెంటు బండేమూల తిరుగుతుందో. ఎదవలకి జీతాలిస్తున్నానుగానీ..." అంటా తెగ ఇదైపోతా మొత్తం పన్లన్నీ తాతబ్బాయి నెత్తిమీద పెట్టేసేడు.

"అదంతా నేను చూసుకుంటానుగానీ రేపు తొలాటకి మన దోసకాయలపల్లి జమీందారు మార్ని శేషయ్య చౌదరి గారొస్తారు గదా ఆయన సంగతి మీరు చూసుకోండి ఎళ్లండి," అంటా ఆ ఓనరు పెదసత్తెల్ని పంపించేసేడా తాతబ్బాయి.

*

హోటల్లో పనిచేసిన డబ్బులు అల్లమ్మకిచ్చేసిన సోమరాజుగాడు, "టూరింగ్ టాకీస్‌లోకి ఎన్టీవోడి కొత్త సినేమా వచ్చిందమ్మా," అంటా డబ్బుల్లోంచో పావలా కాసు తీసుకుని గేలాపెత్తేడు.

టూరింగ్ టాకీస్ ముందు గుంపులు గుంపులుగా వున్న ఆ జనం దీపాలవేళయ్యేకా తెరిచిన టిక్కెట్ల కిటికీ దగ్గర పెద్ద గుంపుకింద పోగయిపోతుంటే ఒకళ్ల తర్వా తొకళ్లు రండంటా పెద్ద పెద్ద కేకలేసేస్తున్నాడా పెదసత్తెలు.

నానా అవస్థలూ పడతా పావళా బిళ్లెట్టి నేల టిక్కెట్టు కొనుక్కున్న సోమరాజు ఆ జనం కాళ్ల మధ్యలోంచెళ్లి పోయి తెర ముందు కూర్చున్నాడు.

హాలంతా నిండిపోయిన జనం కాల్చే చుట్టలూ బీడీల పొగల వాసన, దాంతో కలగలిసిన పిఠాపురం నూర్జహాను సెంటూ, మల్లెపూల వాసన. తన ముక్కుని



కుడిజబ్బ వేపు తిప్పి వాసన చూసుకుంటే తన శరీరం వాసనతో కలిసి అదోరకం వాసన.

సినిమా మొదలైంది. వెనకాలున్న గోడ కన్నం, పొగల మధ్యలోంచొస్తున్న పొడుగాటి కాంతి తెరమీద పడ్తుంటే ప్రత్యక్షమయ్యేడు ఎన్టీవోడు. సినిమా చూస్తున్న సోమరాజుకి, ఆ గోడ వెనక చీకటిగదిలో ఏముందో చూడాలనిపించింది.

సినిమా అయిపోయింది. బయటికొస్తుంటే రెండో ఆటకి ఆ గోకవరం ఊరంతా అక్కడే ఉన్నట్టు జనమే జనం.

ఇంతా అంతా గానంత తొడతొక్కిడి. వాళ్ల కాళ్ల మధ్యలో దూరతా వెళ్లిపోయినా సోమరాజు ఆ చెక్క మెట్లెక్కి బొమ్మ వస్తున్న ఆ కేబిన్ రూమ్‌లోకి దూరి చూస్తే సినిమారీళ్లు చుడుతున్న తాతబ్బాయి తలతిప్పి నవ్వుతా చూసేడు తన్ని.

"సినిమాని ఇక్కడ్నుంచి నువ్వొదులుతావా?" అన్న రాజు మాటకి అవునంటా తలాడిస్తా లోపలికి రమ్మన్నట్టు సైగ చేసేడు.

అడుగులో అడుగేసుకుంటా ఆ చీకటి కేబిన్లోకెళ్లిన సోమరాజుగాడికి రీళ్లు ఆ ప్రొజక్టర్లో గిరగిరా తిరుగు తుంటే ఒక భూతద్దం వెలుగు దానిమీద పడి బయటికెళ్లి పెద్దవడం అన్నీ కనిపిస్తున్నాయి.

"మా ఇల్లు ఈ పక్కనే బంగళాపేటలో. జనం రద్దీగా ఉన్నారు. ఈవేళ అర్ధరాత్రి ఆట కూడా ఉంటది.



అన్నానికెల్లడం కుదరదు. నాకు చూస్తే ఆకలేస్తుంది," అన్నాడు తాతబ్బాయి.

"నేనెల్లి తెచ్చెయ్యనా?" అన్నాడు సోమరాజు.

"మా అక్క ముంత కట్టిస్తది వెళ్తావా మరి?" అంటా బంగళాపేటలో వాళ్లిల్లెక్కడుందో చెప్పిన వెంటనే పరిగెట్టేడా సోమరాజు.

❋

ఆవేళ్టినించి హొటేలు పనయిపోయేకా ఈ టూరింగ్ టాకీసుకొచ్చేసి చీకటి కేబిన్లోకి దూరిపోతున్నా సోమరాజు మంచి ఫ్రెండయిపోయేడా తాతబ్బాయికి.

సినిమా తెరమీద పడ్డం గురించి కొంత అర్థమైన సోమరాజు ఆ కేబిన్‌లో పడ్డ ఫిలింముక్కలు ఏరి జేబులో పెట్టుకుని ఇంటికి పట్టుకెళ్తున్నాడు.

ఆవేళ, సవ్వారీ బండి తోలే పక్కింటి రాములు మేనల్లుడు అంజిని పిల్చేడు. ఎలక్ట్రిక్ బల్బు పైన మట్టుకి బద్దలుగొట్టి అందులో నీళ్లు పోసి తాడుతో లోపల చీకటిగదిలో వేలాడగట్టేకా ఆ అంజిగాడ్ని ఎండలోంచి బిల్లారీ అద్దాన్ని ఆ నీళ్లబల్బు మీదికి తన్నించమన్నాడు.

ఆ అద్దం కాంతి బల్బు మీద పడ్తుంటే బల్బుకి ఆ పక్కన ఫిలుం ముక్క పెట్టేటప్పటికి గోడ మీద పెద్ద బొమ్మ.

సంబరపడిపోతా దాన్ని చూసిన సోమరాజు, "సినేమా... మా ఇంట్లో సినేమా... మా ఇంట్లో ఎన్టీవోడు..." అంటా అరుస్తుంటే నెలల పిల్లయిన చెల్లెల్ని ఎత్తుకుని పరుగెత్తుకుంటా వచ్చిన రాజమ్మ చితక్కొట్టేసిందా సోమరాజుగాడ్ని.

❋

కొవ్వూరునించి మళ్లీ వచ్చిన నారాయణమూర్తి మీ ఆయనిచ్చేడంటా మళ్లీ డబ్బులిచ్చేడు.

"ఆ మనిషి ఎప్పుడొస్తానన్నాడు మాయ్యగారూ?" అంది రాజమ్మ.

కిటికీ ఊచల్లోంచి చాలా కోపంగా బయటికి చూస్తున్నా నారాయణమూర్తి, "నిన్న పొద్దుట మా కొవ్వూరు పక్కనే వున్న ఆరిక రేవుల రేవులో లాంచీ ఎక్కి భద్రాచలం మకాం మార్చేసేడు రాజమ్మా," అన్నాడు.

"కూడా ఆ ఆడమనిషుందా మాయ్యా?"

"అదెక్కడికెళద్దీ, అసలు కథంతా అదే నడుపుతుంటేనీ?"

"ఎక్కడికెళ్లినా ఆ మనిషిక్కడికే తిరిగొస్తాడు చూస్తుండు మాయ్యా," అంటుంటే అదోలా నవ్వుతా ఆ నారాయణమూర్తి వెళ్లిపోయేకా సోమరాజుగాడ్ని పిల్చింది.

వచ్చినా రాజుగాడు, ''ఏంటమ్మా?'' అంటే రూపాయి బేడిచ్చి ఇవ్వేళ సోమవారం ఊళ్లో సంతగదా వెళ్లి బియ్యం పట్రమ్మంది.

చేతిసంచీ పట్టుకుని రాణా సెంటర్ వేవెళ్తుంటే, "ఒరేయ్ రాజూ!... సోమరాజూ!" అన్న మాట వినిపించింది.

తల తిప్పి చూస్తే సైకిలెనకాల జిగురు బకెట్టు, అడ్డ ఊచకి పోస్టర్ల చుట్టా కట్టుకుని తాతబ్బాయి.

పరుగెట్టుకుంటా వెళ్లి ఆ తాతబ్బాయి సైకిలు ముందు ఊచమీద కూర్చున్నాకా, స్పీడుగా తొక్కుకుంటా బొంతావారి వీధిలోనూ, రామన్నదొర వీధిలోనూ, నాగుల కొండవారి వీధిలోనూ, ఎక్కడ గోడ కనబడితే అక్కడ కొత్త సినిమా పోస్టర్లు అంటించేస్తున్న తాతబ్బాయికి జిగురదీ అందిస్తా బోల్డంత సాయపడ్తున్న సోమరాజు, "ఏ సినిమా తాతబ్బాయీ ఇదీ?" అన్నాడు.

"కొత్త సినిమా రా."

"పేరేంటీ? ఎవరూ యాక్టర్లు?"

"వెలుగు నీడలు... నాగేశ్వర్రావూ, సావిత్రీ భళే గుంటదంట... తొలాట చూసేద్దాగాని రా."

"అలాగలాగే."

"తాతబ్బాయి మాయ్యా ఇదిగో నిన్నే," రాజుగాడ్నెక్కించుకుని స్పీడుగా తొక్కుకుంటా వెళ్లిపోతున్న తాతబ్బాయి ఆగి వెనక్కి తిరిగేడు.

వాళ్లింటి కిటికీ ఊచలోంచి చేతులు బయటపెట్టి పిలుస్తుందా మనిషి. ఎవరా అని సైకిలు వెనక్కి తిప్పి చూస్తే నిరుడు మొగుడు పోయిన బుల్లెమ్మాయి లోపలికి రమ్మంటుంది. పనుంది ఏంటంటా అంటా వెళ్లిన తాతబ్బాయి వెనకాలే చిన్నారి సోమరాజుగాడు. పందిరి



మంచమ్మీద కూర్చోబెట్టి సున్నుండల పళ్లెం అందిస్తా, "మరి పెళ్లెప్పుడు చేసుకుందారీ?" అంది.

నవ్వేస్తా ఒక ఉండ తీసుకుని పళ్లెం రాజుగాడికిచ్చేస్తా, "ఆషాడమెళ్లనియ్యి," అంటా లేచేడు.

ఊళ్లో కనపడ్డ ప్రతి గోడ మీదా పోస్టర్లంటించేసేకా ఇంటికొచ్చిన సోమరాజుని, "బియ్యం ఎక్కడరా?" అంది రాజమ్మ.

పోస్టర్లంటించే పన్లో ఉండగా ఆ డబ్బులు ఎక్కడో పడిపోయిన విషయం చెప్పినా సోమరాజుని కర్ర పుచ్చుకుని చావగొట్టేస్తుంది.

పొలోపొలోమంటా అరుస్తా పెద్ద పెద్ద కేకలు పెట్టేస్తున్నా రాజుగాడి ఒంటినిండా దెబ్బలే దెబ్బలు.

రాజమ్మ చేతిలో కర్ర పీచు రేగిపోతుంది.

స్పీడుగా వచ్చి సైకిలా అరుగుమీద జారేసిన సౌండు. చూస్తే, గబగబా లోపలికొచ్చినా తాతబ్బాయి, "ఈడు పారేసిన డబ్బులు నాకు దొరికినియ్యి," అంటా అందించేడు.




తీసుకున్న రాజమ్మ, “ఒబ్బిడిగా పనిచేసుకుంటున్న నా కొడుకుని పాడుచెయ్యకు,” అంది.

నవ్వేసిన తాతబ్బాయి, “ఇవ్వేల్టినించీ మా టూరింగ్ టాకీస్‌లో పనిచేస్తాడీడు. ఆ కాఫీ ఒటేలు కోమటాయన ఇచ్చేదాని కంటే రెండు రెట్లు ఎక్కువిప్పిస్తాను,” అనేటప్పటికి ఇంకేం మాటాడలేదాదా రాజమ్మ.

*

రివైండర్‌తో రీళ్లు చుట్టేసిన రాజుగాడు ప్రొజక్టరు లోడ్ చెయ్యడానికి వాడి పొడుగు చాలకపోతే స్టూలు లాగి పెట్టేడు తాతబ్బాయి. రీలు త్రెడింగ్ చేసి తెరమీద అవుట్ సెంటరైన బొమ్మని సెంటర్ చెయ్యడం, ప్రొజక్షన్ డల్లైతే కార్బనైపోయిందని కొత్త రాడ్ వెయ్యడం లాంటివి చెకచెకా చేసేస్తా ఆ తాతబ్బాయికి ఊపిరాడనియ్యటంలేదు. ఒకటే సంబరం తాతబ్బాయికి.

వాళ్లింటికెళ్లిపోయి అప్ప ఇచ్చిన ముంత పట్టుకు నొచ్చేసి చల్లారిపోయిన దాన్ని వెలుగుతున్న కార్బన్ రాడ్ బాక్స్‌లో పెట్టేస్తుంటే చూస్తున్నా తాతబ్బాయి ఆ ముంతలో అన్నమంతా సోమరాజుగాడ్ని కడుపునిండా తిననిచ్చి, మిగిలింది తను తింటన్నాడు.

*

వచ్చినా కొత్త సినిమా నమ్మిన బంటు పోస్టర్లు ఎడాపెడా అంటించేసిన గూడుజట్కాలో తాతబ్బాయి పక్కనే కూర్చుని కొంత ఎనౌన్స్‌మెంటు తాతబ్బాయి చేస్తుంటే మిగతాది రాజుగాడు చేసేస్తున్నాడు. మధ్య మధ్యలో ఎఱ్ఱటీ, పచ్చటీ పాంప్లేట్సు గాల్లోకి ఎగరేస్తుంటే కేకలేస్తున్న పిల్లల గుంపు ఆటినందుకోడానికి పడే పోటీ...

అదంతా చూస్తున్న తాతబ్బాయి చాలా ముచ్చట పడతా గుండెలకి హద్దేసుకుంటున్నాడా సోమరాజుగాడ్ని.

అలా అటుపక్కన గోకవరం నించి ఎనిమిది మైళ్ల దూరంలో వున్న సింగరమ్మ చింతదాకా, ఇటుపక్కనున్న పోక్సేపేటదాకా, తిన్నగా పదిమైళ్ల దూరంలో వున్న కోరు కొండ అవతలున్న దోసకాయలపల్లిదాకా హోరెత్తేలాగ కాన్వాసింగులు చేసుకొచ్చేస్తున్నారు.

ఆ మర్నాడు ఊళ్లో ఎనౌన్స్‌మెంటు చేసుకుంటా వెళ్తా అచ్చియ్యపేటలోకి అడుగెట్టేటప్పటికి, “తాతబ్బాయి మాయ్యా,” అంటా పిలుపు.

తలతిప్పి చూస్తే... కిటికీ ఊచల్లోంచి చెయ్యి బయటపెట్టి పిలుస్తా ఆ బుల్లెమ్మాయి.

లోపలికొచ్చిన తాతబ్బాయితో, “ఈవేళ గడి బాపనమ్మ తల్లికి కోడి కోసి నైవేద్యం పెట్టేను. అన్నానికి కూర్చో మాయ్యా,” అంది.

నవ్వేసినా తాతబ్బాయి, “ఆకలెయ్యటం లేదులేగానీ మా సోమరాజుగాడు తింటే నేను తిన్నదానికంటే చాలా ఎక్కువ సంబరం నాకు... పెట్టాడికి,” అన్నాడు.

విసుక్కుంటా ఆ సోమరాజుగాడికి పెడ్తుంటే ఆడి పక్కనే కూర్చుని, ‘వద్దు బాబోయ్ నీకు దణ్ణం,’ అంటా అరుస్తున్నా వినకుండా దాకలో కోడిమాంసం కూర మొత్తం రాజుగాడి కంచంలో ఒంచేసేడు.

అంతా అయ్యేకా తన పందిరిపట్టి మంచం మీద తాతబ్బాయిని కూర్చోబెట్టుకున్న బుల్లెమ్మాయి, “మరి ముహూర్తాలెప్పుడంటన్నారు మావోళ్లు?” అంది.

నవ్వేసిన తాతబ్బాయి, “ఈ వేసంగులు వెళ్లిపోనీ,” అంటా లేచేడు.

*

ఆవేళ తాతబ్బాయి సాయం ఏమాత్రం లేకుండా సోమరాజుగాడే ఆ ప్రొజక్టర్ ఆపరేట్ చేస్తా కార్బన్ రాడ్ మారుస్తున్నప్పుడు వెలుగుతున్న ఆ రాడ్ ముక్క కిందున్న ఫిలిం చుట్టమీద పడి భగ్గుమంది. అది చూసిన తాత బ్బాయి ఆర్పడానికి దగ్గరకెళ్తే రీలుబాక్స్ బద్దలై మంటలే మంటలు. కేబిన్లోంచి హాల్లోకొచ్చేసినియ్యా మంటలు. దాంతో పొలోమని బయటికి పరుగులెడతా జనం.

సోమరాజుగాడ్ని బయటికి గెంటేసినా తాతబ్బాయి లోపల ఇరుక్కుపోడంతో ఆ మనిషి ఒళ్లూ ముఖం కాలిపోయి జుట్టు వెలిగిపోయింది. రెండు కళ్లూ పేలిపోయినియ్యి.

హాస్పిటల్లో చేరిన ఆ తాతబ్బాయి, 'తప్పంతా నాదే,' అనేటప్పటికి కిటికీ వెనకాల నిలబడి వింటున్న సోమరాజు ఒకటే ఏడుపు.

*

మొత్తం బూడిదైన ఆ స్థలంలోనే ఆ దోసకాయల పల్లి చౌదరిగారి పెట్టుబడితో పర్మనెంటు హాలు కట్టేడు ఆ ఓనర్రైన పెదసత్తెలు.

థియేటర్ ఓపెనింగ్ రోజున వెళ్లిన గుడ్డి తాతబ్బాయితో, "రాజమండ్రీనించి కొత్త ఆపరేటరొచ్చేడు. ఇక నీకు పనిలేదు మా దగ్గర నువ్వెళ్లొచ్చు," అన్నాడు.

ఎవరి నోట్లోంచో అదంతా విన్న రాజమ్మ, 'ఇంకీ తాతబ్బాయి వల్ల నా కొడుక్కే సాయం జరగదు,' అను కుంటా ఎవరిదో పెళ్లికని ఊళ్లోకొచ్చిన నారాయణ మూర్తిని కలిసింది.






అతనితో అన్నీ మాటాడిన ఆ రాజమ్మ పాపికొండ లకి దగ్గర్లో ఉన్న శివగిరిలో ఉన్న నారాయణమూర్తికి తెల్సినోళ్ల పడవల దగ్గర సోమరాజుని పన్లోపెట్టి అక్కడ్నించి, వేరే ఆడమనిషితో భర్త ఉంటున్న ఆ భద్రాచలం వెళ్లిపోవాలని నిర్ణయించుకుని అదే చేసింది... అంటా చెప్పడం పూర్తిచేసేడా సోమరాజు.

"ఆ తర్వాతేమయ్యిందీ?" అన్నాను.

"మా నాన్న దగ్గరకెళ్లిన మా అమ్మని బయటికి పొమ్మని గెంటేస్తే, మా నాన్న ముందు మా చెల్లి నొదిలేసి లాంచీ ఎక్కిన మా అమ్మ, ఎక్కడికో వెళ్లిపోయింది. గుడ్డోడైపోయిన ఆ తాతబ్బాయి ఆ గోకవరం రాణా సెంటర్లోనే కలతిరుగుతా ఈమధ్యే చచ్చిపోయేడంట. అయితే ఒక్క మాటండి," అన్నాడు.

"ఏంటి సోమరాజూ?" అన్నాను.

"మా అమ్మ ఏవయ్యిందో అన్న బాధ కంటే, మా తాతబ్బాయిని తల్చుకున్నప్పుడే చాలా బాధ నాకు..."

సోమరాజు చెపుతున్నదే వింటా ఆలోచిస్తున్న నాకు పార్టీ చేసుకోడం అయిపోయినట్టుంది తిరిగొస్తున్న మా జనం కనిపించేరా వెన్నెల్లో.


ఇంతలో పరమ స్పీడుగా పడవ నడుపుకుంటా వస్తున్న ఆ కుర్రాడితో అందులో కూర్చున్న జనాల్లో ఒకడు, "ఒరేయ్... తాతబ్బాయి కొంచెం నెమ్మదిగా నడపరా ముందు సుడిగుండాలున్నాయంట," అంటుంటే విన్న నేను, "అరే... ఎవరో మీ తాతబ్బాయి పేరు పెట్టు కున్నాడు," అన్నాను.

"ఆడు నా కొడుకేలెండి," అన్నాడా సోమరాజు.

* జి. లక్ష్మి

# తప్పిపోయిన కూతురు





రచయిత్రి జి. లక్ష్మి స్వస్థలం కృష్ణా జిల్లా గుడివాడ. ఇప్పటివరకూ దాదాపు ***60*** కథలు, ఒక నవలిక రాశారు. స్వీయ కథా సంకలనాలు 'పూలు పూయని నేల', 'అభయారణ్యం', 'జి. లక్ష్మి కథలు' ప్రచురించారు. ఆల్బర్ట్ కామూస్ 'ది అవుట్ సైడర్' నవలను 'అపరిచితుడు'గా, కాఫ్కా కథలను 'కాఫ్కా కథలు'గా తెలుగులోకి అనువాదం చేశారు. ప్రముఖ నోబెల్ రచయితల కథలను 'నోబెల్ కథలు'గా, నోబెల్ బహుమతి గ్రహీత ఆలిస్ మన్రో కథలను 'ఆలిస్ మన్రో కథలు'గా అనువదించారు. వీరి కథలు పదిహేను వరకూ హిందీ, తమిళం, కన్నడ భాషల్లోకి అనువాదం అయ్యాయి. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో జిల్లా రిజిస్ట్రారుగా పనిచేసి, పదవీ విరమణ పొందారు. నివాసం విజయవాడ.

నేను అబార్షన్ చేయించుకున్నాను. రెండు నెలలైంది." వంటింటి గుమ్మానికి ఆనుకుని ధీర చెప్పింది వినగానే ఒక్కక్షణం అయోమయంగా అనిపించింది. తలెత్తి ధీర మొహంలోకి చూశాను. అలాగే నిశ్చలంగా చూస్తోంది. ఎంత కాజువల్‌గా... ఎంత ఉదాసీనంగా... గొంతులో ఎలాంటి భావమూ లేకుండా... అదేదో తన శరీరం కానట్టు ఎలా చెప్పింది అది? చెప్పటం కాదు, అది ఒక స్టేట్‌మెంట్. అంతే!

ఏదైనా జరుగుతుందేమోనన్న భయం మనల్ని భయపెట్టినంతగా అది జరగడం అంత భయపెట్టదు. నిజంకన్నా ఊహే ఎప్పుడూ భయంకరంగా ఉంటుందేమో. నిజానికి నా గుండె బద్దలవ్వాలేమో! కానీ, చిత్రంగా నా గుండె ముక్కలేమీ అవలేదు. ఇంకా చెప్పాలంటే ఏదో భారం దిగిపోయినట్టుగా ఉంది. ఇది ఇట్లాగే జరుగుతుందని... ఇలా కాకుండా ఇంకోలా జరిగినా, చివరికి అది కూడా ఇలాగే ముగుస్తుందని నాకు ముందుగానే తెలిసినట్టుగా అనిపించింది. ధీర విషయంలో నా భయం నిజమైనందుకు సంతోషపడుతున్నానా!? అని ఒక్కక్షణం గిల్టీగా అనిపించింది. ధీరకి పెళ్లిచూపులు అనుకున్నప్పటినుంచీ ఏదో తెలీని టెన్షన్. సగం భయం, సగం సంతోషం కలగలిసిన చిత్రమైన ఫీలింగ్. సిగరెట్లు తాగే, డ్రింక్ చేసే అలవాటున్న కూతురికి పెళ్లిచేయాల్సిన తల్లికి, ఆ పెళ్లిని నాలుగు కాలాలపాటు నిలబెట్టాల్సిన బాధ్యత ఉన్న తల్లికి ఆమాత్రం టెన్షన్ ఉండటం సహజమేనేమో. తను చెప్పిన మాటకి నేను ఏం అంటానా!? అన్నట్టు నా ముప్పయి రెండేళ్ల బాధాశిఖరం... నా అయిదేళ్ల ఒంటరి దుఃఖం... నా నిలువెత్తు దిగులు మేఘం... గుమ్మంలో ఇంకా అలాగే నిలబడి చూస్తోంది.

"ఎవరు?" సాధ్యమైనంత మామూలుగా, క్లుప్తంగా అడిగాను.

"ఇట్ డజంట్ మేటర్," ధీర అంతే క్లుప్తంగా చెప్పింది. ఎలాంటి ప్రశ్నకు ఎలాంటి సమాధానం? ప్రపంచంలో ఏ తల్లీకూతుళ్ల మధ్యా ఇంత అద్భుతమైన సంభాషణ జరిగి ఉండదేమో. 'ఇట్ డజంట్ మేటర్,' అంటే... అదేమంత చెప్పుకోదగ్గ పెద్ద విషయం కాదనా? ఎవరైనా సరే నీకు అనవసరం అనా? ఎవరైనా ఒకటే... పెద్ద తేడా ఏంలేదు. నీకు సంబంధం లేదు. నువ్వు చెయ్యగలిగిందీ లేదు అనా? బేతాళ ప్రశ్నలు.

ధీర మొహంలో ఒకలాంటి నిర్లక్ష్యం. ఒకలాంటి ఇన్‌డిఫరెన్స్. అందులో కొంత తెచ్చిపెట్టుకున్న నిర్లక్ష్యం. తనకు నాన్న లేకుండా చేశానని నామీద పెంచుకున్న కోపం. నిజమే... చిన్నప్పటినుంచీ అది నాన్న అంటే ఎవరో తెలీకుండానే పెరిగింది. అది నా జీవితం. అది నా జీవితానికి సంబంధించిన విషయం అనుకున్నాను. కానీ, అదే విషయానికి తర్వాత ఒకరి ముందు నేను దోషిగా నిలబడాల్సి వస్తుందని అప్పట్లో నాకు తెలీదు. విడాకులు తీసుకోవడం నా సొంత విషయం అనుకున్నాను.

జీవితంలో ఒకరితో పంచుకునేవి పంచుకోగలిగినవి ఎన్నో ఉండొచ్చు. కానీ, ఇంకొకళ్లతో పంచుకోలేనిది ఒకటే ఒకటి ఉంది. భార్య భర్తని, భర్త భార్యని. తను అలా పంచుకోలేకపోయింది. తను ఎంతో ఇష్టపడి అమ్మానాన్నల్ని ఎదిరించి మరీ పెళ్లి చేసుకున్న అతను, తన సర్వస్వం అనుకున్న అతను... ధీరను చూసుకోవడానికి పెట్టుకున్న అమ్మాయితో తన ఇంట్లోనే... తను ఎంతో అపురూపం అనుకున్న తన బెడ్‌మీదే...

తన చదువు, తన విజ్ఞానం, తన తెలివితేటలు, అతనంటే తనకున్న ప్రేమ, అభిమానం ఏవీ... ఒక పనిమనిషి పాటి చేయలేకపోయాయి. శరీరాలు మాత్రమే మాట్లాడగలిగిన భాష ఒకటి ఉంటుందని... అతను కూడా దానికి అతీతం కాదని తెలుసుకోలేకపోయింది. చాలామందికి అంతేనేమో? శరీరాలతోపాటు ఉన్న మెదళ్లు ఇగోని హర్ట్ చేస్తాయేమో? అహంకారానికి అడ్డు వస్తాయేమో? అమ్మ ఎప్పుడూ అంటుండేది... 'మగవాళ్లు తెలివైన అమ్మాయిల్ని స్నేహితులుగా ఇష్టపడతారు. కానీ, తెలివైన అమ్మాయిల్ని భార్యలుగా చేసుకోవడానికి మాత్రం ఇష్టపడరు,' అని. వాళ్లలో ఉండే బోలుతనాన్ని, బలహీనతల్ని, అవలక్షణాలని ఎక్స్‌రే తీసినట్టు తెలుసుకోవడం ఎవరికి మాత్రం సుఖంగా ఉంటుంది? అతను

తనతో ఉన్నంతకాలం దేనికోదానికి ఘర్షణ. తర్వాత ఎవరో చెప్పారు.. ఆ అమ్మాయినే తర్వాత అతను పెళ్లి చేసుకున్నాడని, ఒక పాప అని.

అయిదేళ్ల కిందట ఒకరోజు... 'నాన్న ఎవరు?' అని అనూహ్యంగా అడిగింది ధీర. ఆయన గురించి చెప్పాక... 'ఒకసారి చూడాలని ఉంది. చూసి వస్తాను!' అంది అతని ఇంట్లో ఒకపూట ఉండి వచ్చింది. అతని భార్యాపిల్లలతో కలసి హోటల్‌కు వెళ్లి లంచ్ చేసిందంట. తర్వాత బీచ్‌కి వెళ్లి సరదాగా గడిపారట. అంతా చెప్పి, 'ఆ పిల్ల స్థానంలో నేనుకదా ఉండాల్సింది. నువ్వు నన్ను లేకుండా చేశావు,' అంది. అక్కడికీ... జరిగిందేంటో తను చెప్పింది. కానీ, ధీర కన్విన్స్ అవలేదు. 'ఇవాళా రేపూ అందరూ అలాగే ఏడుస్తున్నారు. అంతమాత్రానికే డైవోర్స్ తీసుకోవాలా?' అంది.

ఆ బాధ, ఆ దుఃఖం, తనని అహర్నిశలు వెంటాడే పీడకల. ఎలా చెబితే దానికి అర్థం అవుతుంది? భర్తని ఇంకొకళ్లతో పంచుకోవడం... అది ఎవళ్లకి వాళ్లకే తెలుస్తుంది? ఆ స్థానంలో ఉన్నవాళ్లకే తెలుస్తుంది. అలా పంచుకోవడం, పంచుకోగలగడం నాగరికత లక్షణ మేమో. తను అంత నాగరికత నేర్చుకోలేకపోయింది.

అప్పటినుంచీ ధీర ప్రవర్తన మారిపోయింది. మొండిగా తయారైంది. బ్యాంక్ పీవోగా సెలెక్ట్ అయి ముంబై వెళ్లినప్పటినుంచీ ఇద్దరిమధ్యా ఆ అగాధం ఇంకా పెరిగి పెద్దదైంది. ముంబై వెళ్లిన తర్వాత ఆరు నెలలకు ఒకసారి ఇంటికి వచ్చింది.

"ఎలా ఉందే... బాంబే లైఫ్?"

"అబ్బా! చాలా ఫాస్ట్ లైఫ్ అమ్మా! జర్నీకే సగం రోజు సరిపోతుంది. అసలు ఇంట్లో ఉండేదే తక్కువ. అంతా హడావుడిగా టెన్షన్ టెన్షన్‌గా గడిచిపోతుంది. ఒకటే ఉరుకులు పరుగులు. అన్నట్టు... నీకు గుండెలు పగిలే విషయం ఒకటి చెప్పనా?"

"ఏంటది?"

"మా రూమ్‌మేట్స్ లీనా, మేఘన సిగరెట్లు కాలుస్తారు తెలుసా? వీకెండ్స్‌లో డ్రింక్ కూడా చేస్తుంటారు."

"నీ సంగతి...?"

"ఇప్పటివరకైతే లేదు. కానీ, ఎక్కువకాలం రెసిస్ట్ చేయలేననుకుంటా. ఆ ఒత్తిడి తట్టుకోవడం కష్టం," కవ్విస్తున్నట్టుగా అంది.

రెసిస్ట్ చేయలేకపోయిందని తర్వాత దానిని చూసినప్పుడు అర్థమైంది. మన బలహీనతలు, తప్పులు... అన్నిటికీ పని ఒత్తిడిని, టెన్షన్‌ని సాకుగా చూపించేవాళ్ల జాబితాలోకి ధీర కూడా చేరిపోయింది. తర్వాత కొన్నాళ్లకి ఓరోజు ఫోన్ చేసింది.

"అమ్మా.. నేను ఫ్లాట్ మారదామను కుంటున్నా!"

"ఎందుకే? రెంట్ ఎక్కువ అవదూ ఒక్క దానికి?"

"మా రూమ్‌మేట్స్ ఇద్దరికీ బాయ్‌ఫ్రెండ్స్ ఉన్నారు. వీకెండ్‌కి వాళ్లు ఫ్లాట్‌కి వస్తుంటారు. నాకు ఎంబరాసింగ్‌గా ఉంటోంది. అందుకే మారదామని అనుకుంటున్నాను. శాలరీలో కొంత హైక్ కూడా వచ్చిందిలే!"

"అయినా... వాళ్లు అలా ఫ్లాట్‌కి రావడం ఏమిటి?"

"వాళ్ల లైఫ్... వాళ్ల ఇష్టం!"

ధీర చెప్పింది విన్న తర్వాత ధీర గురించి, ధీర జీవితం గురించి ఏదైనా అనుకోవాలన్నా, ఆలోచించాలన్నా భయం వేసింది. ఏదీ ఎక్కువ ఆలోచించలేకపోవడం కన్నా ఉత్తమం ఇంకోటి లేదనిపించింది. పెళ్లి చేసేస్తే నా బాధ్యత కొంత తీరిపోతుందని ఆ ప్రయత్నాలు చేస్తే.. అసలు పెళ్లే చేసుకోనని చెప్పేసింది.

ఏదన్నా చెప్పబోతే..

"నా పెళ్లి గురించి నాకులేని బాధ నీకెందుకు?" అంటుంది. అది బాధపడొద్దు అన్నంత మాత్రాన బాధ లేకుండా పోతుందా? దాన్ని ఒంటరిగా ఎలా వదిలి వెళ్లాలనే దిగులు లోపల ఎక్కడో పేగుల్ని మెలిదిప్పి... పైపైకిపాకి నా మొహంలో దూరి... నా మొహంలో కాంతిని, వెలుగుని, నా నవ్వుని నాకు దూరం చేసిందని... నేను నవ్వే నవ్వుల్లో, నేను మాట్లాడే మాటల్లో నేనులేని ఒక శూన్యంలోకి నన్ను విసిరేసిందని చెబితే దానికి అర్థం అవుతుందా? ఎక్కడ ఉన్నా ఏ పని చేస్తున్నా ముప్పయ్యేళ్లు దాటుతున్నా దానికి ఇంకా పెళ్లి

కాలేదని ఆలోచన వస్తేచాలు... చేతిలో ఉన్న పని అలాగే వదిలేసి ఉండిపోతున్నానన్న నిజం దానికి ఎలా చెప్పను? ఎవరిదన్నా పెళ్లి అని వింటే సంతోషించే బదులు ఒక దుఃఖసముద్రంలో మునిగిపోతున్నానన్న విషయం దానికి ఎలా చెప్పను? నా దుఃఖం నేనే మోసి... దాని దుఃఖమూ నేనే మోసి... నేనేమన్నా దుఃఖ నదినా అందరి దుఃఖాలు మోయడానికి? కానీ అది ఎవరు? పరాయిదా? దాని తాలూకు దుఃఖం నా దుఃఖం కాకుండా పోతుందా?


ఎందుకు మనుషులు తమ జీవితానికంతా ఒక్కళ్లనే కేంద్రంగా చేసుకుని బతుకుతుంటారు? ఆ ఒక్క బంధంలో ఏదన్నా తేడా వస్తే తలకిందులు అయిపోతుంటారు? ఇది ముందే తెలిస్తే నా జీవితాన్ని ధీర చేతుల్లో పెట్టేదాన్నా? పలుచని మొహంతో... మొహంలో సిగ్గు, వినయం కలగలిసిన నవ్వుతో అరవిరిసిన నందివర్ధనంలా ఎంత మనోహరంగా ఉండేది ధీర. ఇంటికి చుట్టాలు ఎవరన్నా వస్తే తుర్రుమని లోపలికి పరిగెత్తుకుని వచ్చి తన చాటున దాక్కునే ధీరే నిన్న మొన్నటి వరకూ గుర్తొచ్చేది. బొంబాయి వెళ్లడానికి రైలు ఎక్కినప్పటి దాని దిగులు మొహం ఇంకా కళ్ల ముందు కదలాడుతూనే ఉంది. కానీ, తర్వాత తర్వాత దాని మొహంలో నేవళం, మృదుత్వం పోయి ఏమాత్రం సున్నితత్వం లేని ఒకలాంటి గండుమొహం... ఎప్పుడు? ఎక్కడినుంచి వచ్చి చేరిందో గుర్తురావడం లేదు.

చెల్లెలి కొడుకు కిరణ్ ఏడాది కిందట అన్నమాట గుర్తొచ్చింది. పెళ్లిచూపులకి వెళ్లివచ్చిన కిరణ్‌ని, "అమ్మాయి ఎలా ఉంది," అని అడిగింది ఒకసారి.

"నాకు ఆ అమ్మాయిలో ఏమాత్రం ఫెమినిటీ కనిపించలేదు పెద్దమ్మా!" అన్నాడు కిరణ్.

"అంటే ఏంటిరా?"

"అదేంటో నేను చెప్పలేనుగానీ.. మా ఇద్దరినీ కాఫీ షాప్‌కి పంపించారు. నాకు నా పక్కన ఇంకో అబ్బాయి ఉన్నట్టే అనిపించింది తప్ప అమ్మాయి ఉన్నట్టే అనిపించలేదు," అన్నాడు.



కిరణ్ ఆ మాట అన్నప్పుడు నాకు అంతగా అర్థంకానిది... తర్వాత ధీరని చూస్తున్నకొద్దీ కొద్దికొద్దిగా అర్థమైనట్టు అనిపించింది. నా పాత ధీర నాకు ఇంక కనిపించదని, అది బొంబాయి మహానగరంలో ఎక్కడో తప్పిపోయిందని.

మహానగరపు జీవితమా? చుట్టూ ఉన్న పరిసరాలా? వ్యక్తులా?.. ఏది కారణమో తెలీదు. నా ధీర ఇంక పాత ధీర కాదు. దాన్ని నగరం పూర్తిగా ఆవహించింది. దానిలోని మంచిని, భయాన్ని, మొహమాటాన్ని, అలవాట్లను కొంచెం కొంచెంగా మింగి మింగి... జీర్ణం చేసుకుని చివరకు పనికిరాని పిప్పిని మా మీదకు వదిలినట్టుంది దాన్ని చూస్తుంటే. ధీర మొహంలో ఒకలాంటి ఉదాసీనత. ఇన్‌డిఫరెన్స్. అది జీవితం మీదో, మనుషుల మీదో, తనమీద తనకో తెలియని నిర్లక్ష్యం. ఎక్కడో చదివింది..'ఏదైనా సమస్య వస్తే పరిష్కరించు. నువ్వు పరిష్కరించలేని సమస్య అయితే కాలానికే వదిలెయ్యి' అని. అలా... ధీర పెళ్లిని కాలానికే వదిలేసింది.

హాల్‌లో ఉయ్యాలబల్లమీద కూర్చుని సెల్‌లో మెసేజ్‌లు చూసుకుంటున్న ధీరని చూస్తే ఓవైపు బాధా, ఓవైపు విరక్తి. సిగరెట్లు, డ్రింక్ చేయడంతోపాటు అబార్షన్ కూడా చేయించుకున్న కూతురికి పెళ్లి చేయాల్సిన తల్లిగా తన బాధ్యత ఇంకా పెరిగినట్టు ఉంది అనుకుంటే, అవార్డు ఫంక్షన్లప్పుడు సినిమా హీరోలు, దర్శకులు అనే మాటలా అనిపించింది. వంట చెయ్యడం బోర్. పిల్లల్ని కనడం బోర్. పెంచడం అంతకన్నా బోర్. ఎప్పుడూ సెల్‌తో గడపడం అనేది ఒక ఇంటర్నల్ వ్యాక్యూమ్‌లోంచి వచ్చే వ్యాపకం. ఒక వ్యాక్యూమ్‌ని ఇంకో వ్యాక్యూమ్‌తో నింపే ప్రయత్నం. పక్కనున్న మనిషితో మాట్లాడరు కానీ, "రెండ్రోజుల్లో పెళ్లిచూపులు పెట్టుకుని.. వాళ్లని మోసం చేసినట్టు అవదూ?" అంతకన్నా ఇంకేం అనాలో తోచలేదు.

"నా పాత రూమ్‌మేట్ లీనా... హైమెన్ రీకన్‌స్ట్రక్షన్ సర్జరీ చేయించుకుని పెళ్లి చేసుకుంది. మోసం అంటే.. చిరిగిన కన్నెపొరకి సర్జరీ చేయించుకుని వర్జిన్‌లా పెళ్లి చేసుకోవడం. అందుకే, ఎందుకైనా మంచిదని నీకు చెప్పాను. అయినా అవతలి వాళ్లు కూడా అంత మడికట్టుకుని ఏమీ ఉండటం లేదులే!"

"అబార్షన్ చేయించుకుని పెళ్లి చేసుకోవడం మోసం కాదా?"

"అది తప్పేమో కానీ మోసం కాదు."

దేవుడా! ఇంక నావల్ల కాదు. దీన్నంతా భరించే శక్తి ఇవ్వు తండ్రీ. నా బలహీనపు గుండె బద్దలు కాకుండా చూడు స్వామీ!

ధీర... దేన్నయినా ధైర్యంగా ఎదుర్కోవాలని ఏరికోరి అపురూపంగా పెట్టుకున్న పేరు. ఇప్పుడు ఇందుకు పనికివస్తోంది. ఎక్కడైనా గొంగళిపురుగు సీతాకోకచిలుక అవుతుంది. కానీ, సీతాకోకచిలుకే గొంగళిపురుగు అవడం ఎక్కడన్నా ఉంటుందా? అవతలి వాళ్లు అంత మడికట్టుకుని ఉండటం లేదని... ఇది కూడా ఇట్లా అయిందా? అయినా సృష్టిలో స్త్రీ పురుషులు ఇద్దరూ సమానమే! ఒకరు ఎక్కువా కాదు, ఒకరు తక్కువా కాదు. ఎవరి అస్తిత్వం వారిదే. మగవాళ్లతో సమానం అవ్వాలని ఆడవాళ్లు మగవాళ్లని ఎందుకు అనుకరించాలి? స్త్రీ పురుషులిద్దరూ కలిస్తేనే కదా పరిపూర్ణత్వం సిద్ధించేది. స్త్రీకి సహజసిద్ధమైన సున్నితత్వం, లాలిత్యం, ఆర్ద్రత ఉంటాయి. ఆ లక్షణాలు పోగొట్టుకుని మార్దవంలేని కరకు మగమొహాలు ఎందుకు అరువు తెచ్చుకోవడం? ఐడెంటిటి క్రైసిస్ ఆడవాళ్ల మొహాల్ని కఠినంగా మగమొహంగా మారుస్తోందా?

"ఇప్పుడు నన్ను ఏం చెయ్యమంటావు? వాళ్లకు ఏం చెప్పమంటావు?"

"అదేదో నువ్వే డిసైడ్ చేయి."

అంటే... ఇప్పుడు బాల్ తనకోర్టులో ఉందన్న మాట. హామ్లెట్ 'టుబి ఆర్ నాట్ టుబి'లా ఇప్పుడు నిర్ణయం చేయాల్సిన బాధ్యత తనది. చేసేదంతా అది చేసి... కూర్చుని తీర్పు తను చెప్పాలి. 'లండన్ బ్రిడ్జ్ ఈజ్ ఫాలింగ్ డౌన్. ఫాలింగ్ డౌన్'... టి.ఎస్. ఇలియట్ 'వేస్ట్‌లాండ్'లో అనైతిక సంబంధాల గురించి అన్నమాట గుర్తొచ్చింది. ఒక్క లండన్ బ్రిడ్జేనా కూలిపోతున్నది? అన్ని బ్రిడ్జిలూ కూలిపోతున్నాయి. అన్ని విలువలూ

అందులో కొట్టుకుపోతున్నాయి. భర్తలకు తెలియకుండా భార్యలు, భార్యలకు తెలియకుండా భర్తలు, అమ్మానాన్నలకు తెలియకుండా పిల్లలు... అక్రమమో, సక్రమమో అయిన సంబంధాలు. వాళ్లందరూ పాదాలను సోడా నీళ్లతో కడుక్కోవడం మొదలుపెడితే... ఆ నీళ్లు ఇంకో హిందూ మహాసముద్రం అంత అవుతాయేమో. ఆ మహా సంద్రంలో ధీర కూడా ఓ నీటిబొట్టు. అంతేకానీ.. అది సోడానీళ్లతో కాళ్లు కడుక్కున్నంత మాత్రాన దాని కాళ్లు కడిగి కన్యాదానం చేయాలా?

చుట్టూతా ఇంత కమ్ముకున్న విషంలో, ఇంత విష వలయంలో తను ఏ విలువల కోసం పాకులాడుతోంది? ఏ విలువల కోసం ఘర్షణ పడుతోంది? ఏది ఏమైపోతే నాకెందుకు అని ఎందుకు ఉండలేకపోతోంది? అదేమైనా జబ్బా? జబ్బు లక్షణమా? జయకాంతన్... 'కొన్ని సమయాలలో కొందరు మనుషుల'కు, తనకు మధ్య ఏదో పోలిక స్ఫురించింది. గంగ అనే అమ్మాయిని డ్రాప్ చేస్తానని కారులో ఎక్కించుకుని అత్యాచారం చేస్తాడు ఒక యువకుడు. గంగ ఈ విషయాన్ని వాళ్ల అమ్మకు చెప్పినప్పుడు ఆమె అరిచి ఏడ్చి ఊరూవాడా ఏకం చేయడంతో... గంగ పెళ్లికాకుండానే ఉండిపోతుంది. తర్వాత అదే విషయం పత్రికలో కథగా వచ్చినపుడు... అందులో అత్యాచారానికి గురైన కూతురికి తల్లి తల స్నానం చేయించి... 'నీకు అంటిన మైల అక్కడితోనే పోయింది. ఇక దాని గురించి మర్చిపో,' అంటుంది. మా అమ్మ కూడా అట్లా అరిచి గోల చెయ్యకుండా, అలా తలస్నానం చేయించి ఉంటే... ఇవాళ ఇలా ఉండాల్సి వచ్చేదికాదు కదా అనుకుంటుంది గంగ.

కానీ, ఆ కథలో గంగ వేరు. అది యాదృచ్ఛికంగా జరిగింది. అందులో గంగ ప్రమేయం లేదు. అలా తల స్నానం చేయించి జరిగిన పొరబాటుని కడిగేయించ డానికి ధీర 'గంగ' కాదు.

తన ముందున్నది రెండే ఆప్షన్లు. ధీరకు పెళ్లి చేయకుండా వదిలేయడమా? పెళ్లిచేసి విడాకులు తీసుకున్నా... బాధపడకుండా ఉండటమా? సిగరెట్లు, మందు తాగుతూ... అబార్షన్ కూడా చేయించుకున్న కోడల్ని క్షమించే అత్తగార్లు, భర్తలు ఉన్నట్టు చరిత్రలో ఎక్కడా ఆధారాలు లేవు. అయితే పెళ్లి చేస్తే తల్లిగా తను సక్సెస్ అయినట్టు. అక్కడికి తన ప్రాణం ఒడ్డున పడుతుంది. పెళ్లి చేయలేని తల్లిదండ్రుల జాబితాలో అయితే ఉండదు. ప్రతి మనిషి జీవితంలో కొన్ని దౌర్భాగ్యకరమైన క్షణాలు ఉంటాయి. అలాంటి క్షణం ఒకటి మన జీవితంలో లేకుండా ఉంటే బాగుండు అనిపించే క్షణాలు. ఇప్పుడు అలాంటిదే ఓ దౌర్భాగ్యకరమైన క్షణంలో ఉన్నాను. తల్లిగా గెలవడమా? మనిషిగా ఓడటమా? తేల్చుకోవాల్సిన క్షణం. నాకే ఒక కొడుకు ఉంటే... ధీరలాంటి అమ్మాయిని వాడికి ఇచ్చి చేస్తానా? ఆ అబ్బాయి కూడా నాకు కొడుకులాంటివాడే కదా!

ఉయ్యాలలో కూర్చుని గోళ్లకు నెయిల్ పాలిష్ వేసుకుంటున్న ధీరని చూస్తే ఏదో తెలియని ఆవేశం. నన్నిట్లా సుడిగుండంలో నెట్టి... గబగబా దాని దగ్గరికి వెళ్లాను.

"చూడు ధీరా! విలువలు అనేవి ఎవరికోసమో ఉండేవి కాదు. ఎవరివి వారికే ఉండేవి. ఒకళ్ల కోసం తెచ్చిపెట్టుకునే విలువ సరైన విలువ కాదు. శాశ్వతమైన విలువలు కొన్ని ఉంటాయి. ఆడవాళ్లకైనా, మగవాళ్లకైనా. లేకపోతే నువ్వు ఈమాట చెప్పాల్సి వచ్చేదే కాదు. చేసినదాన్ని దేన్నయినా ధైర్యంగా ఫేస్ చేయడం నేర్చుకో. అది మంచిదైనా, చెడ్డదైనా! పెళ్లి కావాల్సిన కూతురు అబార్షన్ చేయించుకున్నానని చెబితే... ఇవాళా రేపూ ఇది మామూలేగా అని తల్లిదండ్రులు అనుకునేంతగా సమాజం మారిపోయిందేమో నాకు ఇంకా తెలీదు. అది నా వెనుకబాటుతనం అనుకుంటే నాకు ఆ వెనుకబాటుతనమే ఇష్టం. నీ గురించి నువ్వు పెద్దపెద్ద నిర్ణయాలు తీసుకోగలిగినంత పెద్దదానివయ్యావు. నీకు ఇంకా ఏదో చెయ్యగలనని నేను అనుకోవడం లేదు. నీ పెళ్లి నువ్వే డిసైడ్ చేసుకోవడం మంచిది. ఆ పెద్దరికం నాకు వద్దు. తర్వాత నీ ఇష్టం!"

తప్పిపోయిన నా కూతురు మళ్లీ ఎప్పుడో... ఎక్కడో కనిపిస్తుందని చిన్న ఆశ. తల్లిగా ఆమాత్రం ఆశ పడటంలో తప్పు లేదేమో!

# ఉత్తర అమెరికా తెలుగు సంఘం

## తానా ప్రపంచసాహిత్యవేదిక ఆధ్వర్యంలో

**నెల నెలా తెలుగు వెలుగు** (ప్రతి నెల ఆఖరి ఆదివారం (5 1/2 సంవత్సరాలకు పైగా)

90వ అంతర్జాతీయ అంతర్జాల దృశ్యసమావేశము

(ఆదివారం, మార్చి 29, 2026 భారతకాలమానం : 7.30 pm ; అమెరికా : 7.00am PST ; 9.00am CST ; 10.00am EST)

# " తెలుగు భాష, సాహిత్య వికాసాల కోసం వివిధ మాధ్యమాల ద్వారా ఎవరేం చేస్తున్నారు ? "

**ముఖ్యఅతిథి** | **గౌరవఅతిథి** | **విశిష్టఅతిథులు**



**పద్మభూషణ్ ఆచార్య డా. యార్లగడ్డ లక్ష్మీప్రసాద్**

గారి చేతుల మీదుగా ప్రముఖ కవి, మానవతావాది

"ఆలూరి బైరాగి సమగ్ర తెలుగు సాహిత్యం"

అంతర్జాలం ద్వారా ఆవిష్కరణ (అందరికీ ఉచితంగా అందుబాటులోకి)



**శ్రీ శరత్ చంద్ర (ఆర్.డి.విల్సన్)**

సంపాదకులు - ఉషా అంతర్జాల వారపత్రిక మరియు

ఆంధ్రప్రదేశ్ తెలుగు, సంస్కృత అకాడమీ ఛైర్మన్



**శ్రీ రాజన్ పి.టి.స్.కె**

"అజగవ" - సాహితీ ఛానల్



**శ్రీ దాసు కిరణ్**

"దాసుభాషితం" - పాడ్కాస్ట్ ఛానల్



**శ్రీ పాతూరి కొండల్ రెడ్డి**

"పద్య పరిమళం" - యూట్యూబ్ ఛానల్



**శ్రీ అన్నావఝ్ఝల ఆదిత్య**

"తెలుగు కలెక్టివ్ " - ఆన్లైన్ వేదిక



**శ్రీ సూరంపూడి పవన్ సంతోష్**

"వికీమీడియా ఫౌండేషన్" -

అంతర్జాలంలో ఉచిత సమాచారం



**శ్రీమతి కల్పనా రెంటాల**

"సారంగ" - అంతర్జాల సాహిత్య పక్షపత్రిక



**శ్రీ సురేష్ కొలిచాల**

"ఈమాట" - అంతర్జాల సాహిత్యపత్రిక



**శ్రీ కిరణ్ ప్రభ**

"శ్రీ కౌముది" - వెబ్ మాసపత్రిక



**డా. కె. గీత**

"నెచ్చెలి" - అంతర్జాల వనితా మాసపత్రిక

YUPPTV

ప్రత్యక్ష ప్రసారం : యప్ టీ.వీ.లో

" తానా ప్రపంచ సాహిత్య వేదిక "

టీ.వీ. ఛానల్ ద్వారా

TeluguOne

ఈటీవీ భారత్

**డా. నరేన్ కొడాలి**

అధ్యక్షులు, తానా

**చిగురుమళ్ళ శ్రీనివాస్**

సమన్వయ కర్త,


తానా ప్రపంచ సాహిత్య వేదిక

**డా|| ప్రసాద్ తోటకూర**

నిర్వాహకులు

తానా ప్రపంచ సాహిత్య వేదిక

❖ ఎ. జగన్నాథశర్మ



# ఒంటరితనం ఓ బ్యాడ్ హ్యాబిట్!!

పిన్ని పోయింది. పెళ్లిళ్లయి, పిల్లలు చెదరిపోయారు. అమ్మాయిలిద్దరూ అమెరికాలో ఉంటున్నారు. తల్లి చనిపోయినా రాలేకపోయారు పాపం! మంచుతుపానంటూ, ట్రంప్ ఆంక్షలంటూ ఆఖరిచూపుని స్మార్ట్ ఫోన్‌లో చూశారు.

దినాలయ్యేవరకూ బాబాయిని అంటిపెట్టుకుని ఉన్నాం. దినాలు అయిపోవడంతో మేము కూడా వదిలేశాం. దాంతో ఒంటరివాడయిపోయాడు బాబాయ్.

మూడునెలలు గడచాయి.

ఓరోజు బాబాయిని చూడాలనిపించింది. వెళ్లి కలిశానతన్ని. బాబాయ్ కాఫీ తాగుతున్నాడప్పుడు.

"కాఫీ తాగుతావా?" అడిగాడు. వద్దన్నాను.

"ఎలా ఉన్నావు బాబాయ్?" అడిగాను.

"ఎలా ఉన్నాను, ఇదిగో! ఇలా ఉన్నాను," అన్నాడు బాబాయ్. ఓ క్షణం తర్వాత అన్నాడిలా.

"ఒంటరితనాన్ని మించిన పేదరికం లేదురా."

గుండెజారినట్టయింది ఆ మాటకి.

"బాబాయ్," అన్నాను. దగ్గరగా తీసుకున్నానతన్ని.

"ఒంటరితనం యాసిడ్ లాంటిదిరా! యాసిడ్ ఎంత ప్రమాదమో! ఒంటరితనం అంత ప్రమాదం. అయినా నెట్టుకొస్తున్నాను. బతకాలికదా," అన్నాడు. బాబాయ్. "విలువగలిగినవీ, గొప్పవీ ఒంటరిగానే ఉంటాయి. అందులో నేనొకణ్ణి," అన్నాడు అంతలోనే! నవ్వాడు.

కాఫీ తాగడం పూర్తిచేశాడు. గ్లాసుని సింక్‌లో వేశాడు. ఆసరికే అక్కడ చాలా అంట్లగిన్నెలు ఉన్నాయి.

"పనిమనిషి రాలేదా?" అడిగాను.

"నేనే తీసేశాను."

"అదేంటది?" ఆశ్చర్యపోయాను.

"ఉబుసుపోవాలి కదరా," అన్నాడు. అంట్లు కడుగుతూ చెప్పసాగాడిలా. "ఇంటిపని, వంటపనీ అంతా నేనే చేసుకుంటున్నానురా! రోజెలా మొదలు పెడతానో తెలుసా? ఉదయం అయిదుగంటలకు లేస్తాను. కాఫీకి ఫిల్టర్ వేసి, కార్యక్రమాలు మొదలెడతాను. చీకటి చీకటివేళే ఇంటి ముందు ముగ్గు వేసేస్తాను. వెనుక, ముందులయిన తర్వాత, వేడివేడిగా

కాఫీ తాగుతాను. తాగింతర్వాత, ఫోన్‌లోనే న్యూసంతా చదువుతాను. అప్పటికి ఏడుగంటలవుతుంది. అవుతుంది కదా, అప్పుడు మరోసారి కాఫీ తాగి, ఇల్లూడ్చి, అంట్లు తోముకుని, స్నానం చేస్తాను. దేవుడికి ఓ దీపం పెట్టి, దణ్ణంపెట్టి, టిఫిన్ చేసుకుంటాను. పెసరట్టూ, ఉప్మా కూడా చేసుకుంటున్నాన్రోయ్! టిఫిన్ పూర్తి అయ్యేసరికి, తొమ్మిది, తొమ్మిదిన్నర అవుతుంది. ఇకప్పుడు ఊరిమీద పడతాను. మీ ఇంటికే పెద్దగా రావట్లేదుగాని, అందరిళ్లకీ వెళ్తున్నాను."

"మా ఇంటికి ఎందుకు రావట్లేదు? అమ్మా, నాన్నా నిన్ను ఏఁవన్నా అన్నారా?"

"ఎందుకంటార్రా? సీతారాములకి అపేక్షలే తప్పా, కోపతాపాలుండవు. దాంతో కాఫీ, టిఫిన్, భోజనం... అంటూ రోజంతా మీ ఇంట్లోనే నన్ను ఉంచేస్తారు. తిరిగే కాలూ, తిట్టే నోరూ ఊరుకోవుకదా, అలా తిరిగి రావాలి. నాలుగు వీధులు తిరిగితే నాలుగు కబుర్లు తెలుస్తాయి. మార్నింగ్ వాక్ కూడా అయిపోతుంది. మీవాళ్లు అందుకు ఒప్పుకోరు, అందుకే రావట్లేదు," అన్నాడు బాబాయ్.

"మార్నింగ్ వాక్ కోసం మా ఇంటికి రావట్లేదంటావు? అంతేనా?" అడిగాను.

"అంతే అనుకో! ఆ వీధీ ఈ వీధీ తిరుగుతూ, శత్రువుని కూడా నోరారా పలకరిస్తూ, పదకొండు వరకూ గడిపేస్తాను. అప్పుడు కూరగాయల మార్కెట్‌కి వెళ్లి, కావాల్సిన కూరగాయలూ అవీ ఫ్రెష్‌గా కొనుక్కుంటాను. ఇంటికి తెచ్చుకుని, కావాల్సిన రీతిలో వండుకుని తిని, ఒంటిగంటా, ఒంటిగంటన్నరా టైంలో కునుకు తీస్తాను.

"కునుకు, నాలుగువరకూ లాగుతుంది. అప్పుడు లేచి మళ్లీ కాఫీ తాగుతాను. తాగి, ముఖం కడుక్కుని, మళ్లీ ఊరుమీద పడతాను. రాత్రి ఎనిమిదిగంటల వరకూ అక్కడా ఇక్కడా కాలక్షేపం చేసి, ఇంటికి చేరుకుంటాను. పొద్దున వండినవి మిగిలి ఉంటే అవే వేడి చేసుకుని తినేస్తాను. లేదంటే... మళ్లీ వంట చేసుకుంటాను. తిని, అదిగో, ఆ పొరుగింటి సుబ్బారావునీ, ఇదిగో ఈ ఇరుగింటి శేషాచలాన్ని పిలిచి, రాత్రి పదకొండు వరకూ అంతర్జాతీయ వార్తలన్నీ నెమరు వేసుకుని, తర్వాత పడుకుంటాను. పడుకుంటానన్న మాటేగాని, ఒంటిగంటవరకూ నిద్రపట్టదు. నిద్ర కోసం... ఏవేవో గుర్తుచేసుకుని ఏ రెండుకో, రెండున్నరకో నిద్రపోతాను. పొద్దున మళ్లీ అయిదుగంటలకి లేస్తాను," చెప్పాడు బాబాయ్.

"పైసా రాబడిలేదు, క్షణం తీరికలేదు. ఫుల్ బిజీ అయితే," అని నవ్వాను.

"కావాలనే బిజీగా ఉంటున్నానా! ఒంటరితనాన్ని పూరించుకోవాలి కదా?" అన్నాడు బాబాయ్.

"ఒంటరితనాన్ని మించిన టీచర్ లేదురా! ఒంటరితనం మనమేమిటో తెలిసేలా గొప్పగా చెబుతుంది," అన్నాడు.

"ఈ శతాబ్దం మనిషిని భౌతికంగా అందరికీ దగ్గర చేసినప్పటకీ, మానసికస్థాయిలో 'ఒంటరితనం' అనే నిశ్శబ్దమహమ్మారిని సృష్టించింది. దానిని ఎప్పటికప్పుడు కనిపెట్టుకుని జీవించాలి. లేదంటే... మహాప్రమాదంలో పడతాం," అన్నాడు బాబాయ్.

"ఒంటరితనం తాత్కాలిక భావోద్వేగమేకాదు, అది, ఆత్మహత్య వంటి తీవ్రనిర్ణయాలవైపు పరిగెత్తించే ఒకానొక భూతం కూడా," అన్నాడు బాబాయ్.

గిన్నెలన్నీ తోమేశాడు ఆసరికి. మెరిసిపోతున్నాయి, అంతగా శుభ్రం చేశాడు వాటిని. ఒంటరితనాన్ని గొప్ప టీచర్ అంటున్నాడు బాబాయ్. నిశ్శబ్దమహమ్మారి అంటున్నాడు. భూతం అంటున్నాడు. ఒకపక్క ఒంటరితనాన్ని పొగుడుతూనే మరోపక్క దానిని అసహ్యించుకుంటున్నాడు. ఒంటరితనం గురించి విపులంగా తెలుసుకోవాలనిపించింది. అడిగానిలా బాబాయ్‌ని.

"ఒంటరితనం ఆత్మహత్యకు పురిగొల్పుతుందా బాబాయ్?"

"పురిగొల్పుతుంది. కుంగుబాటుతోనూ, ఆందోళనతోనూ బాధపడేవారు, ఒంటరిగా ఉన్నప్పుడు ఆత్మహత్య చేసుకోవాలనుకుంటారు. నలభై, అరవై నాలుగేళ్ల మధ్య వయసువారు ఈ ఆలోచనకు దగ్గరగా ఉంటారు. ఎక్కువగా మగవారు ఉంటున్నారని శాస్త్రీయ ఆధారాలు ఋజువు చేస్తున్నాయి.

ఒంటరితనం మానసికస్థితి మాత్రమేకాదు, అది ప్రాణాంతకమైన 'క్లినికల్ రిస్క్ ఫాక్టర్. ఇంటర్ పర్సనల్ థియరీ ప్రకారం, ఒక వ్యక్తి, తానెవరికీ అక్కరలేదు, తానందరికీ భారంగా ఉన్నాను అనుకున్నప్పుడు, పైగా ఆ వ్యక్తి శారీరక, మానసిక వేధింపులకు గురయినప్పుడు ఆత్మహత్యవైపు అడుగులు వేస్తాడు," చెప్పాడు బాబాయ్.

"అసలు మనిషి ఒంటరిగా జీవించే పరిస్థితి ఎందుకు వస్తుంది బాబాయ్? ఇందుకు సామాజిక, ఆర్థిక కారణాలు కూడా తోడవుతాయా?" ప్రశ్నించాను.

"అవుతాయి. మనిషి ఒంటరిగా మారేందుకు ఆధునిక సమాజంలో అనేక కారణాలు ఉన్నాయి. ఉమ్మడికుటుంబం వ్యవస్థ విచ్ఛిన్నం కావడమే ఇందుకు ప్రధాన కారణం.

"ఒకానొకప్పుడు ఉమ్మడికుటుంబ వ్యవస్థ మనిషికి సామాజికరక్షణను కలిగించేది. అయితే పారిశ్రామికీ కరణ, పట్టణీకరణవల్ల ఈ వ్యవస్థ క్రమంగా కనుమరు గయింది. 2011 గణాంకాల ప్రకారం మనదేశంలో డెబ్భైశాతం న్యూక్లియర్ ఫ్యామిలీస్ ఉంటే, ముప్పయి శాతం మాత్రమే ఉమ్మడి కుటుంబాలు ఉన్నాయి. దీంతో మనుషులు సామాజికసంబంధాలు కోల్పోయారు. నగరాల్లో చిత్రంగా 'ప్రైవసీ' పెరగడంతో మనుషులు ఒకరితో ఒకరు మాట్లాడుకోవడం మానుకున్నారు. ఎవరి గదులకి వారు పరిమితమయ్యారు. ఇది 'అర్బన్ లోన్లీనెస్'కు దారితీసింది.

"పెద్ద పెద్ద చదువుల కోసం, ఉద్యోగాల కోసం పుట్టి పెరిగిన ఊరిని వదలి, నగరాలకు యువత వలస వెళ్లిపోతున్నది. దీనిని 'ఒంటరితనం భౌగోళికమూలం'గా పేర్కొంటున్నారు. అలా వలసవెళ్లిన యువత, అక్కడ ఆ కొత్త ప్రాంతంలో భాషాసమస్యలూ, సాంస్కృతిక వ్యత్యాసాలు, స్నేహితుల కొరతతో తీవ్రమైన ఒంటరి తనానికి లోనవుతున్నారు.

''అంతేకాదు, విడాకులూ భాగస్వామి మరణించడం వల్ల కూడా వ్యక్తులు ఒంటరిగా జీవించే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. భర్త లేదా భార్య మరణం ఆ వ్యక్తి జీవితంలో తీవ్రమైన ఒంటరితనాన్ని కలిగి స్తుంది. భాగస్వామిని కోల్పోయినప్పుడు, ముఖ్యంగా పురుషులు, సామాజికంగా ఒంటరిగా మారే అవ కాశాలు 23 శాతంగా ఉన్నదని పరిశోధనలు చెబు తున్నాయి," అన్నాడు బాబాయ్.


గోడ మీద దండ వేసి ఉన్న పిన్ని ఫోటోవైపు ఆరాధనగా చూశాడు.

"మీ పిన్ని నవ్వే నవ్వురా. పెళ్లిచూపుల్లో ఆ నవ్వుకే పడిపోయాను," అన్నాడు బాబాయ్.

"నాకు ఈ మాట చాలాసార్లు చెప్పావుగానీ, సోషల్ మీడియాకు అలవాటు పడితే కొంతలో కొంత ఒంటరితనాని వదలించుకోవచ్చు కదా?" అడిగాను.

"నీ ఆలోచనసరికాదు సోషల్ మీడియా మనల్ని ప్రపంచానికి కనెక్ట్ చేస్తున్నట్టు అనిపించినా, అది నిజమైన సామాజికసంబంధాల ప్రత్యామ్నాయం ఎంతమాత్రమూ కాదు. నీకు తెలుసోలేదో స్మార్ట్ ఫోన్లతో గడిపే సమయం పెరగడంతో ముఖాముఖీ సంభాషణలు తగ్గిపోయాయి. ఇతరుల 'గ్లామరస్' జీవితాలను గమనించి వారి జీవితంతో మన జీవితాన్ని సరిపోల్చు కుని తాను తక్కువనే భావనకు గురవుతూ, వ్యక్తి ఒంటరితనానికి లోనవుతున్నాడు. ఒంటరితనం మనసుకేకాదు శరీరానికి కూడా తీవ్రమైన హానిని కలుగజేస్తుంది. వైద్యులు దీనిని 'సైలెంట్ కిల్లర్' అంటున్నారు. దీర్ఘకాలిక ఒంటరితనం రోజుకి పదిహేను సిగరెట్లు తాగడం వల్ల కలిగే హానితో సరిసమానమైనది.

"ఒంటరితనం శరీరంలో కార్టిస్టాల్ స్థాయిని పెంచుతుంది. ఇది ఒత్తిడి హార్మోన్. దీనవలన



గుండెజబ్బులు వచ్చే అవకాశం 29 శాతం, పక్షవాతం వచ్చే అవకాశం 32 శాతం ఎక్కువగా ఉన్నాయి. అలాగే ఒంటరితనం వల్ల శరీరంలో తెల్లరక్తకణాల పనితీరు మందగిస్తుంది. దాంతో ఇన్ఫెక్షన్లు త్వరగా సోకుతాయి. అంతేకాదు, మధుమేహం, అధికబరువు వంటి సమస్యలు కూడా తలెత్తుతాయి," అన్నాడు బాబాయ్.

"ఒంటరితనంతో వృద్ధుల్లో మతిమరుపు బాగా పెరుగుతుంది అల్జీమర్స్ కూడా వచ్చే అవకాశం ఉంది. ఒంటరితనంతో బాధపడేవారు ఏ విషయంలోనూ సరైన నిర్ణయం తీసుకోలేరు. నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం, ఏకాగ్రత బాగా తగ్గిపోతాయి. నిద్రలేమితో అల్లాడిపోతారు," అన్నాడు బాబాయ్.

"లోన్లీనెస్ మీద బలే స్టడీచేశావు బాబాయ్," మెచ్చుకున్నాను

"దేనిమీదయినా చేస్తాను, ఉబుసుపోవాలికదా?" అన్నాడు.

"సరేగాని, మరి ఈ ఒంటరితనాన్ని తట్టుకోవడం ఎలా? పరిష్కార మార్గాలేమిటి?" అడిగాను.

"నవ్వకు! నా దినచర్యే దీనికి పరిష్కారం. ఒంటరిగా ఉన్నప్పుడు ఏ పనీ చెయ్యాలనే ఉత్సాహం ఉండదుకదా, అయినాసరే, పొద్దున్నే లేచి, స్నానంచేసి కూర్చుంటే సుఖంగా ఉంటుంది. మెదడుకి 'అన్నిటికీ నేను సిద్ధం' అన్న సానుకూలసంకేతం అందుతుంది. దీనికి ముందోపని చెయ్యాల్రోయ్! లేవగానే పడకను సర్దుకోవాలి. సర్దుకుంటే రోజులో మొట్టమొదటిపని విజయవంతంగా ముగించినట్లనిపిస్తుంది. అది గర్వాన్నీ, ఆత్మవిశ్వాసా కలిగిస్తుంది.

"తర్వాత పెయింటింగ్ వస్తే పెయింటింగ్స్ వేసుకోవాలి. వంటచేయడం వస్తే వంట చేసుకోవాలి. రాయడం వస్తే రాసుకోవాలి. ఇలా వచ్చిన పనులూ నచ్చిన పనులూ చేస్తూపోతుంటే... సమయం తెలియకుండా పోతుంది ఈ స్థితిని 'ఫ్లో' అంటారు. ఇది మెదడులో ఎండార్ఫిన్లను విడుదలచేసి, సంతోషాన్ని కలిగిస్తుంది.

"ప్రతిరోజూ ఎవరో ఒక స్నేహితుణ్ణో, బంధువునో కలవాలి. కలవలేని పక్షంలో కనీసం ఫోన్ చేసి, వారితో మాట్లాడగలిగితే అది ఒంటరితనాన్ని పోగొడుతుంది.

"మొక్కలను పెంచుకోవాలి. మట్టితో పనిచేస్తూ ఉంటే, మొక్కలు పెరగడాన్ని చూస్తూ ఉంటే... ప్రకృతితో పిచ్చి అనుబంధం ఏర్పడుతుంది. అది ఒత్తిడి తగ్గిస్తుంది.

"తర్వాత కష్టమైనా కొంచెం ఇతరులకి సహాయం చెయ్యాలిరా! సాయం చేస్తే జీవితానికేదో పరమార్థం ఉన్నదని తెలుస్తుంది. అది ఆత్మగౌరవాన్ని పెంచడమే కాదు, మనమూ సమాజంలో ఒక భాగమనే భావనను కలుగజేస్తుంది," అన్నాడు బాబాయ్.

"తీసుకోవాల్సిన జాగ్రత్తలేమిటి?" అడిగాను.

"మన హద్దుల్లో మనం ఉండాలి. మన పనులు మనం చేసుకోవాలి. మంచి ఫుడ్ తీసుకోవాలి. జాగ్రత్తగా ఉండాలి. అత్యవసరసమయాల్లో ఎవరినైా పిలిచేందుకు వీలుగా నాలాంటివాడు ఫోనెప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలి," అంటూ బాబాయ్ నవ్వాడు.

"ముఖ్యంగా సోషల్ మీడియావాడకాన్ని తగ్గించాల్రా! ఇతరులతో పోల్చుకోకూడదు. అది మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. రోజులో కొంత సమయం ఇంటర్నెట్ లేదనుకోవాలి. అలా గడపాలి. గడపగలిగితే బాగుంటుంది," అన్నాడు.

"ఒంటరితనాని జయించడం అంటే... కేవలం మనుషులతో గడపడమేకాదు, శూన్యాన్ని సృజనాత్మకత తోనూ ప్రేమతోనూ నింపుకోగలగడం. ఎప్పుడూ ఎవరితోనో ఒకరితో అనుసంధానమై ఉండడమే ఒంటరితనానికి శాశ్వత పరిష్కారం," అన్నాడు.

ఈ రోజుకిక చాలన్నట్టుగా చేతులు దులిపాడు.

"వెళ్లిరా మళ్లీ కలుద్దాం," అన్నాడు.

వచ్చేశాను అక్కణ్ణుంచి. నడుస్తూ ఆలోచించానిలా.

ఎవరైనా ఒంటరిగా ఉన్నప్పుడు చీకటిలో ఉన్నప్పుడు వారేమిటో, వారి గొప్పతనం ఏమిటో, వారి ఉనికి ఏమిటో చెప్పగలిగే అదృష్టం నాకు కలిగితే బాగుణ్ణనుకున్నాను

జ్ఞాపకాలను దాచుకోవడం, ఎవరినీ ఏ విషయమై అభినందించకపోవడం కూడా ఒంటరితనమే! ఆ రెండూ మానుకోవాలనుకున్నాను.

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

**TELUGU ASSOCIATION OF NORTH AMERICA**

## TANA Mid Atlantic

# *Easter*
# EGG HUNT



Free Event – Evite RSVP Required

## Date: Apr.12th, 2026 | Time: 9:00AM

**FOOD | GAMES | FUN**

**LOCATION : EVANSBURG STATE PARK, 851 MAYHALL ROAD COLLEGEVILLE, PA 19426**

**Dr. NAREN KODALI**
President

**RAVI POTLURI**
TANA Board of Director

**PHANI KANTHETI**
(Mid Atlantic Regional Representative)
(610) 620-4135

**VENKAT SINGU**
TANA Benefits Coordinator

**EVENT COORDINATORS**

**DEEPTHI KOKA | BHAVANI MAMIDI**

FOUR OAKS INSURANCE GROUP
AUTO · HOME · COMMERCIAL · HEALTH
CHUGH FINANCIAL SERVICES
WWW.CHUGH-FIN.COM
QUALITAS INFOTECH
ASPIRING EAGLES
ONE-STOP-SHOP
Health, Wealth, Insurance and Retirement
UDAY SUNKARA @ 203 297 3077
PRIMES4
SUPPLY CHAIN SOLUTIONS
SPRUCE INFOTECH



జంపతి

# 2026కి ఎగనామం... 2027కి స్వాగతం!

***ఈ ఏడాది ప్రారంభంలో తెలుగు చిత్రసీమపై చాలా అంచనాలు ఉండేవి. పెద్ద హీరోలంతా తమ సినిమాలతో సందడి చేస్తారని అంతా ఎదురుచూశారు. కానీ కొంతమంది హీరోలు సంక్రాంతి తర్వాత మళ్లీ కనిపించకుండాపోతే, మరికొంతమంది హీరోలు ఏకంగా ఈ ఏడాదికే ఎగనామం పెట్టేస్తున్నారు. చూస్తుంటే, సంక్రాంతి తర్వాత మళ్లీ ఆ స్థాయిలో పెద్ద హీరోలు సందడి బాక్సాఫీస్ వద్ద కనిపించడం లేదు. దీనికి కారణం, అంతా వచ్చే ఏడాది 2027ని టార్గెట్ చేయడమే.***

ఈ ఏడాది బాలీవుడ్‌లో సందడే సందడి. పెద్ద సినిమాలు చాలానే వరుస కడుతున్నాయి. *ధురంధర్-2*తో బాలీవుడ్‌లో సినిమా పండగ మరింత ఊపందుకుంది. ఇంతకీ టాలీవుడ్‌లో వచ్చే ఏడాది లక్ష్యంగా చేసుకున్న హీరోలెవరు... వాళ్లు చేస్తున్న సినిమాలేంటి? ఓసారి చూద్దాం

దేవర తర్వాత మళ్లీ పూర్తిస్థాయిలో వెండితెరపై కనిపించలేదు ఎన్టీఆర్. మధ్యలో *వార్-2* సినిమా వచ్చినప్పటికీ అది తెలుగు చిత్రం కాదు, పైగా అందులో తారక్‌ది పూర్తినిడివి పాత్ర కూడా కాదు. తెలుగు ప్రేక్షకులు దాన్ని తెలుగు చిత్రంగా చూడలేదు. ఇవన్నీ పక్కనపెడితే ఆ సినిమా పరాజయం పాలవ్వడంతో మరిచిపోవడానికే ఎక్కువమంది ప్రాధాన్యం ఇచ్చారు. అలా మరిచిపోవాలంటే అర్జెంట్‌గా యంగ్ టైగర్ నుంచి ఇంకో సినిమా రావాలి. కానీ అది ఈ ఏడాది సాధ్యమయ్యేలా కనిపించడం లేదు.

లెక్క ప్రకారం, ఈ సంవత్సరం ఎన్టీఆర్ నుంచి సినిమా రావాలి. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఓ యాక్షన్ చిత్రం చేస్తున్నాడు తారక్. ఈ సినిమా విడుదల తేదీ ఇప్పటికే ఓసారి మారింది. మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ హీరోగా, దర్శకుడు ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న ఈ భారీ చిత్రానికి డ్రాగన్ అనే టైటిల్ అనుకుంటున్నారు. టైటిల్ పై కూడా ఇంకా యూనిట్ స్పష్టత లేదు. మరోవైపు షూటింగ్ కొనసాగుతూనే ఉంది. ఈ సినిమా విడుదలకు, ఇంతకుముందు మేకర్స్ అనుకున్న టైమ్ లైన్స్ సెట్ అవ్వకపోవడంతో, చిత్ర బృందం కొత్త లక్ష్యాలు నిర్దేశించుకుంది. ఈ ఏడాది సినిమా విడుదల కష్టమని తేలడంతో, 2027లోనే చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. కొత్త తేదీని ప్రస్తుతానికి మార్చి 7కి లాక్ చేసినట్టు తెలుస్తుంది. కాబట్టి 2027లో ఎన్టీఆర్, నీల్‌ల అతిపెద్ద సినిమా రానుందని చెప్పొచ్చు. ఇక ఈ చిత్రానికి రవి బస్రూర్ సంగీతం అంది



స్తుండగా... ఎన్టీఆర్ ఆర్ట్స్, మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణం వహిస్తున్నాయి.

ప్రభాస్ కూడా వచ్చే ఏడాదిపైనే కన్నేశాడు. రాజాసాబ్ ఫలితం తర్వాత కాస్త జాగ్రత్త పడిన ఈ హీరో, తన చేతిలో ఉన్న సినిమాల వరుసక్రమాన్ని మార్చడంతో పాటు, మరికొన్ని సినిమాల్ని వచ్చే ఏడాదికి వాయిదా వేశాడు. ఈ ఏడాది సంక్రాంతికి రాజాసాబ్ వచ్చింది. మారుతి దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా పూర్తిగా నిరాశపరిచింది. ప్రభాస్‌కు ఉన్న క్రేజ్ వల్ల సినిమాకు ప్రపంచవ్యాప్తంగా వందకోట్ల రూపాయల కలెక్షన్లు వచ్చినప్పటికీ, క్షేత్రస్థాయిలో బాక్సాఫీస్ రిజల్ట్ మాత్రం నిరాశాజనకం. మరీ ముఖ్యంగా సంక్రాంతికి అన్ని చిత్రాల కంటే ముందు వచ్చి, అన్ని చిత్రాల కంటే తొందరగా ఫ్లాప్ అయిన చిత్రంగా రాజాసాబ్ నిలిచింది. ఇది ప్రభాస్ కెరీర్‌ను ఇబ్బందిపెట్టింది.

దీంతో తన సినిమాలను మరోసారి విశ్లేషించుకున్నాడు ప్రభాస్. ఇందులో భాగంగా ఫౌజీ చిత్రాన్ని ఈ ఏడాది విడుదలకు సిద్ధం చేసిన ఈ నటుడు, సందీప్ రెడ్డి వంగ దర్శకత్వంలో చేస్తున్న స్పిరిట్ సినిమాపై మాత్రం గట్టిగా దృష్టి పెట్టాడు. లెక్కప్రకారం, స్పిరిట్ చిత్రాన్ని కూడా ఈ ఏడాదిలోనే ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని ప్రభాస్ తొలుత భావించినప్పటికీ, మారిన సమీకరణాల ప్రకారం, స్పిరిట్ చిత్రంపై మరింత జాగ్రత్త వహించాలని నిర్ణయించుకున్నాడు. అందుకే చిత్రాన్ని వచ్చే ఏడాది వేసవికి వాయిదా వేశాడు. అంటే, 2027 వేసవిలో ఎన్టీఆర్, ప్రభాస్ చిత్రాలు రెండూ విడుదలవుతాయన్నమాట. ఈ ఇద్దరు హీరోలు 2026 సంవత్సరాన్ని బాలీవుడ్ హీరోలకు వదిలేసి, వచ్చే ఏడాదిని లక్ష్యంగా పెట్టుకున్నారన్నమాట.

ఎన్టీఆర్, ప్రభాస్ కంటే ముందే 2027ను టార్గెట్ చేశాడు మహేష్‌బాబు. రాజమౌళితో చేస్తున్న వారణాసి సినిమాను వచ్చే ఏడాది ఏప్రిల్ 7న విడుదల చేయబోతున్నట్టు ప్రకటించారు. ఈ సినిమాపై దేశవ్యాప్తంగా అంచనాలున్నాయి. కానీ రాజమౌళి మాత్రం దీన్ని అంతర్జాతీయ ప్రాజెక్టుగా తెరకెక్కిస్తున్నాడు. ఓవైపు సినిమా నిర్మాణంతోపాటు, మరోవైపు ప్రచార కార్యక్రమాల్ని సైతం కొనసాగిస్తున్నాడు. ఇప్పటికే ఒక దఫా హాలీవుడ్ మీడియాకు ఇంటర్వ్యూలు కూడా ఇచ్చారు.

కీలకమైన అంటార్కిటికా షెడ్యూల్ పూర్తయిన తర్వాత మరో విడత హాలీవుడ్ మీడియాకే ఇంటర్వ్యూలు ఇవ్వాలని అనుకుంటున్నారు.

మహేష్‌బాబు నుంచి సినిమా వచ్చి చాలా కాలమైంది. 2024లో వచ్చిన *గుంటూరు కారం* చిత్రం తర్వాత ఈ నటుడు మళ్లీ తెరపై కనిపించలేదు. 2025 మొత్తం ప్రీ ప్రొడక్షన్, మేకోవర్‌లోనే గడిపేశాడు. 2026 మొత్తం షూటింగ్‌తోనే సరిపోతోంది. సో... 2027లోనే మహేశ్ వెండితెర దర్శనం అన్నమాట. ఒక్క సినిమా, ఒకే ఒక్క సినిమాతో ఈ గ్యాప్ మొత్తాన్ని మరిపించాలనుకుంటున్నాడు సూపర్ స్టార్.

రాజమౌళి దర్శకత్వంలో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతోంది వారణాసి చిత్రం. ప్రియాంక చోప్రా కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో పలువురు హాలీవుడ్ నటీనటులు కనిపించబోతున్నారు. మైథలాజికల్ ఫాంటసీ అడ్వెంచరస్ చిత్రంగా వస్తున్న వారణాసిలో పృధ్వీరాజ్ సుకుమారన్ ప్రతినాయకుడి పాత్రలో



కనిపించనున్నాడు. ఎంఎం కీరవాణి ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నాడు. ఆర్ఆర్ఆర్‌లో 'నాటు-నాటు...' పాట తరహాలో, వారణాసిలో లాటిన్ తరహా పాట, డాన్సును ప్రవేశపెట్టబోతున్నాడు రాజమౌళి. ఈ సినిమాతో మరోసారి ఆస్కార్ వేదికపై మెరవాలనేది రాజమౌళి కల.

మహేష్‌బాబు తరహాలోనే అల్లు అర్జున్ కూడా లాంగ్ గ్యాప్ తీసుకున్నాడు. పుష్ప-2 దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన తర్వాత, ఆచితూచి అడుగులు వేస్తున్నాడు బన్నీ. ఇందులో భాగంగా తన తదుపరి చిత్రాన్ని ప్రకటించడానికి చాలా సమయం తీసుకున్నాడు. అందుకే ఈ ఏడాది బన్నీ నుంచి సినిమా రాలేదు. వచ్చే ఏడాదికి అట్లీతో చేస్తున్న సినిమాను సిద్ధం చేస్తున్నాడు ఈ స్టార్ హీరో. కెరీర్‌లో తొలిసారి ఓ సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ కథాంశాన్ని ఎంచుకున్నాడు అల్లు అర్జున్. అంతేకాదు, తన కెరీర్‌లో బన్నీ చేస్తున్న పూర్తిస్థాయి గ్రాఫిక్స్ చిత్రం కూడా ఇదే. ఇప్పటివరకు ఇంత భారీ స్థాయి విజువల్ ఎఫెక్టుల సినిమాలో అల్లు అర్జున్ నటించలేదు.

అందుకే ఈ చిత్రం నిర్మాణానికి సమయం పడుతోంది. అయినప్పటికీ పక్కా ప్రణాళిక ప్రకారం ముంబయిలో షూటింగ్ పూర్తి చేస్తున్నాడు. ఎప్పటికప్పుడు ముంబయి వెళ్లి, అక్కడ వేసిన ప్రత్యేకమైన సెట్‌లో, స్టుడియోలో షూటింగ్ పూర్తి చేస్తున్నాడు అల్లు అర్జున్. అటు దీపిక పదుకోన్ కాల్షీట్లు కూడా అందుబాటులో ఉండడంతో షూటింగ్ శరవేగంగా సాగుతోంది. మరోవైపు సమాంతరంగా గ్రాఫిక్ వర్క్ కూడా పూర్తవుతుంది. ప్రస్తుతానికైతే ఈ సినిమాను 2027 వేసవికి విడుదల చేయాలనుకుంటున్నారు. సకాలంలో విజువల్ ఎఫెక్టుల వర్క్ పూర్తయితే, అనుకున్నది అనుకున్నట్టు జరుగుతుంది. లేదంటే సినిమా మరికాస్త ఆలస్యం అవుతుంది. ఎలా చూసుకున్నా, 2027లో మాత్రం ఈ సినిమా విడుదల పక్కా. త్వరలోనే సినిమా పేరును వెల్లడించబోతున్నారు.

ఈ ఏడాది సంక్రాంతికి మన శంకర వరప్రసాద్ గారు సినిమాతో ఆకట్టుకున్న చిరంజీవి, ఇక తన ఫోకస్ మొత్తాన్ని వచ్చే ఏడాదిపై పెట్టారు. దీనికోసం ఆయన దర్శకుడు బాబికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. ఓ సరికొత్త కథాంశంతో, చిరంజీవిని ఇప్పటివరకు ఎవ్వరూ చూపించనని ఓ కొత్త మేకోవర్‌తో ఈ చిత్రం రాబోతోంది. ఇందులో చిరంజీవి, ఓ టీనేజ్ అమ్మాయికి తండ్రిగా నటించబోతున్నారు. ఇలా కుటుంబ విలువలతోపాటు, భారీ యాక్షన్ హంగులు కూడా ఉండబోతున్నాయి ఈ చిత్రంలో.

ఈ సినిమాకోసం భారీ తారాగణాన్ని అనుకుంటున్నారు. ఓ కీలక పాత్ర కోసం మోహన్‌లాల్‌ను తీసుకుంటున్నారు. చిరంజీవి సరసన కథానాయిక పాత్ర కోసం ప్రియమణిని అనుకుంటున్నారు. ఇక చిరంజీవి కూతురు పాత్రలో అనస్వర రాజన్‌ను తీసుకోవాలని అనుకుంటున్నారు. అయితే ఇవన్నీ అట కబుర్లు మాత్రమే. ప్రస్తుతానికి ఈ సినిమాపై ఎలాంటి అధికారిక ప్రకటన లేదు. త్వరలోనే సినిమాను అధికారికంగా ప్రకటించి, పూజా కార్యక్రమాలు నిర్వహించి, సెట్స్ పైకి వెళ్లబోతున్నారు. ఆ తర్వాత మరిన్ని వివరాలు బయట కొచ్చే అవకాశం ఉంది. ఈ సినిమాకు తమన్ సంగీతం అందించబోతున్నాడు. నిజానికి ఈ సినిమా కంటే ముందు చిరంజీవి నటించిన విశ్వంభర చిత్రం ఉంది. అయితే గ్రాఫిక్స్ కారణంగా ఆ సినిమా లేట్ అవుతోంది. మొన్నటివరకు జులై రిలీజ్ అనుకున్నారు. కానీ ఇప్పుడు ఆ నెల నుంచి తప్పుకున్నట్టు కనిపిస్తోంది.

వెంకటేశ్ కూడా 2027పై గట్టిగా దృష్టి పెట్టాడు. ఈ ఏడాది చిరంజీవితో కలిసి మన శంకర వరప్రసాదు సినిమాలో ఆడిపాడారు వెంకీ. సినిమా ద్వితీయార్థం నుంచి కనిపించిన వెంకీ, ఆద్యంతం అలరించారు. ఈ సినిమా ఇచ్చిన ఉత్సాహంతో ఆయన త్రివిక్రమ్ సినిమాను పట్టాలపైకి తీసుకొచ్చారు. ఆదర్శ కుటుంబం పేరుతో తెరకెక్కుతున్న ఈ చిత్రం ఈ ఏడాది విడుదలవుతుందంటూ కథనాలు వస్తున్నప్పటికీ తాజా పరిణా




మాల్ని గమనిస్తుంటే, సినిమా ఆలస్యమౌతుందనే టాక్ వినిపిస్తోంది. ఈ సినిమా విడుదల వాయిదాపడితే 2027లో పక్కాగా థియేటర్లలోకి వస్తుంది.

మరోవైపు తన ఫేవరెట్ దర్శకుడు అనీల్ రావిపూడితో కలిసి మరో చిత్రం చేయడానికి రెడీ అవుతున్నారు వెంకీ. ప్రతి ఏటా సంక్రాంతికి ఓ సినిమాను విడుదల చేసే అనీల్ రావిపూడి, 2027 సంక్రాంతిపై అప్పుడే కన్నేశారు. వెంకీ కోసం ఓ మంచి కథను వండి వార్చే పనిలో పడ్డారు. ఈ చిత్రంలో కూడా మరో నటుడ్ని ఆయన చూపించబోతున్నారు. అతడే కల్యాణ్ రామ్. అనీల్ రావిపూడి కెరీర్ ప్రారంభమైందే కల్యాణ్ రామ్ సినిమాతో. అలాంటి హీరోను ఇప్పుడు వెంకీతో పాటు కలిపి చూపించబోతున్నాడు అనీల్ రావిపూడి. సంక్రాంతికి వస్తున్నాం సినిమాకు ఇది సీక్వెల్ కాదని ముందే స్పష్టత ఇచ్చిన ఈ దర్శకుడు, ఈసారి వెంకటేశ్‌ను మరింత వినోదాత్మకమైన పాత్రలో చూపించబోతున్నారు. కాబట్టి, త్రివిక్రమ్ సినిమా

ఆలస్యమైతే, 2027లో రెండు సినిమాలతో వెంకీ అలరించడం ఖాయంగా కనిపిస్తోంది.

ఈ ఏడాదిని పక్కనపెట్టి, 2027 లక్ష్యంగా పని చేస్తున్న హీరోల్లో తేజ సజ్జా కూడా ఒకడు. గతేడాది మిరాయి సినిమాతో అద్భుత విజయాన్ని అందుకున్నాడు తేజ సజ్జా. 2024లో హను-మాన్, 2025లో మిరాయి తో వరుసగా విజయాలు అందుకోవడంతో, తదుపరి చిత్రాన్ని మరింత పక్కాగా తయారుచేయాలనే కృతనిశ్చయంతో ఉన్నాడు. ఈసారి చేసే సినిమాతో కచ్చితంగా హ్యాట్రిక్ అందుకోవాలని నిర్ణయించుకున్నాడు. పైగా అది పాన్ ఇండియా లెవెల్ సినిమా అయి తీరాలి. ఈ లెక్కలన్నీ వేసుకొని, పక్కాగా థియేటర్లలోకి రావాలనే ఉద్దేశంతో ఈ ఏడాదిని మిస్సయ్యేలా ఉన్నాడు తేజ సజ్జా. అతడి సినిమాలు ఇంకా ప్రీ-ప్రొడక్షన్ దశలోనే ఉన్నాడు. పైగా చాలా సినిమాలకు సీక్వెల్స్ చేసే ఉద్దేశంలో కూడా ఉన్నాడు ఈ నటుడు. కాబట్టి తేజ సజ్జా కూడా ఈ ఏడాది బాలీవుడ్ హీరోలకు వదిలేసి, వచ్చే సంవత్సరంపై దృష్టిపెట్టాడు.



మరో నటుడు నితిన్ కూడా ఈ ఏడాదిని మిస్సయ్యేలా కనిపిస్తోంది. వరుస పరాజయాలతో విరామం తీసుకోక తప్పలేదు నితిన్‌కి. భారీ ఆశలతో చేసిన తమ్ముడు సినిమా కూడా ఈ నటుడి అంచనాల్ని అందుకోలేకపోయింది. కెరీర్‌లో విలక్షణ చిత్రంగా నిలుస్తుందనుకున్న తమ్ముడు ఘోర పరాజయం పాలవ్వడాన్ని నితిన్ జీర్ణించుకోలేకపోయాడు. అందుకే సినిమాలకు చిన్న విరామం ఇచ్చాడు. అప్పటికే అంగీకరించిన ఎల్లమ్మ ప్రాజెక్టు నుంచి కూడా తప్పుకున్నాడు. కాస్త



కొత్తగా అనిపించే కథలు చేయాలని, నేటి యువతరాన్ని ఆకర్షించే సినిమాలు చేయాలని అనుకుంటున్నాడు. ఇందులో భాగంగా వీఐ ఆనంద్ చెప్పిన ఓ విలక్షణమైన కథకు పచ్చజెండా ఊపాడు. అయితే ఈ సినిమా షూటింగ్ పూర్తిచేసుకొని, ఈ ఏడాదిలోనే థియేటర్లలోకి వస్తుందని చెప్పలేం. ఎందుకంటే, వీఐ ఆనంద్ తన సినిమాల కోసం ప్రీ-ప్రొడక్షన్‌కే చాలా టైమ్ తీసుకుంటాడు. పైగా ఈసారి గ్రాఫిక్ పనులు కూడా ఎక్కువగా ఉండబోతున్నాయి. అందుకే ఈ ఏడాదిని వదిలేసి, 2027 నుంచి తననుతాను కొత్తగా ఆవిష్కరించుకునే పనిలో పడ్డాడు నటుడు నితిన్.

హీరోలు సిద్ధు జొన్నలగడ్డ, రామ్ పోతినేని కూడా దాదాపు ఇదే ఆలోచన విధానంతో పనిచేస్తున్నారు. అప్పుడెప్పుడో వచ్చిన *టిల్లూ స్క్వేర్* చిత్రం తర్వాత తిరిగి విజయాన్ని అందుకోలేకపోయాడు సిద్ధు జొన్నలగడ్డ. 2025లో అతడు చేసిన *జాక్*, *తెలుసు కదా* సినిమాలు రెండూ ఘోర పరాజయాల్ని మూటగట్టుకున్నాయి. దీంతో తన సినిమాల లైనప్ మొత్తాన్ని మరోసారి పునఃసమీక్షించుంటున్నాడు సిద్ధు. ఇందులో భాగంగా *కోహినూర్* అనే ప్రాజెక్టును పక్కనపెట్టాడు. అధికారికంగా ప్రకటించాల్సిన మరో రెండు కథల్ని కూడా ప్రస్తుతానికి పక్కనపెట్టాడు.

కేవలం కామెడీకే పరిమితం కాకుండా విభిన్న జానర్లలో తననుతాను ప్రూవ్ చేసుకునేందుకు సిద్ధమయ్యాడు సిద్ధు. *ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ*తో సెన్సేషన్ క్రియేట్ చేసిన దర్శకుడు స్వరూప్ ఆర్ఎస్జేతో సిద్ధు చేతులు కలిపాడు. ఈ సినిమాకు *రాంబో* అనే టైటిల్ పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఇందులో సిద్ధు ఒక బ్రాహ్మణ యువకుడిగా, ఆపై డిటెక్టివ్‌గా మారే ఆసక్తికరమైన పాత్రలో కనిపించబోతున్నారని సమాచారం. సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రం క్రైమ్ అండ్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఉండబోతోంది. దీంతోపాటు ఓ సోషియో ఫాంటసీ మూవీ కూడా చేయబోతున్నాడు.



ప్రస్తుతం రవికాంత్ పేరేపు దర్శకత్వంలో *బ్యాడాస్* అనే సినిమాలో నటిస్తున్నాడు సిద్ధు. *కృష్ణ అండ్ హిస్ లీలా* తర్వాత వీరిద్దరి కలయికలో వస్తున్న ఈ చిత్రం సిద్ధులోని మరో కోణాన్ని ఆవిష్కరించనుంది. అలాగే *టిల్లు క్యూబ్* పనులు కూడా జరుగుతున్నాయి. *బ్యాడాస్* ఈ ఏడాది థియేటర్లలోకి వచ్చే అవకాశం ఉన్నప్పటికీ, సిద్ధు ఫోకస్ మొత్తం 2027 లైనప్ పైనే ఉంది.

రామ్ పోతినేని కూడా ప్రస్తుతానికి తన కొత్త సినిమా వివరాలు వెల్లడించలేదు. ఇతడు కూడా వరుసగా పరాజయాలు ఎదుర్కొంటున్నాడు. 2022లో *ది వారియర్* సినిమా చేశాడు. ఆ తర్వాత 2023లో *స్కంద* సినిమా చేశాడు. ఆ మరుసటి ఏడాది, అంటే 2024లో *డబుల్ ఇస్మార్ట్* అనే చిత్రంలో నటించాడు. ఇక 2025లో *ఆంధ్రా కింగ్ తాలూకా* అనే చిత్రంలో కనిపించాడు. ఇలా రంచనుగా ఏడాదికొక సినిమా చేస్తున్నప్పటికీ తను ఆశించిన విజయాన్ని మాత్రం అందుకోలేకపోతున్నాడు రామ్.

అందుకే ఈ ఏడాది విరామం తీసుకొని, మంచి కథతో, కుదిరితే పెద్ద దర్శకుడితో 2027 నుంచి కొత్త పంథాలో రావాలని భావిస్తున్నాడు ఈ నటుడు. దానికి సంబంధించిన ప్లానింగ్‌కోసం ఈ ఏడాదిని ఖర్చు చేయాలని భావిస్తున్నట్టుగా ఉంది. మొత్తానికి చాలామంది తెలుగు హీరోలు, వివిధ కారణాలతో ఈ ఏడాదిని పక్కన పెడుతున్నారు. 2027నుంచి, అంటే వచ్చే ఏడాది నుంచి సరికొత్తగా అలరించడానికి సిద్ధమౌతున్నారు.

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

# Telugu Association of North America

A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID: 36-3060732

# TANA Member Benefits







## Car Rentals

enterprise National

**Enterprise and National Car Rental**
Account # OSMBAQT| Discount upto 10% |Prioirty car rental

**Budget Car Rental:** CDP# V124932 | Discount upto 30% | Unlimited mileage | Free Add on Driver

**Avis Car Rental:** CDP# T326011 | Discount upto 30% | Unlimited mileage | Free Add on Driver

**Dollar Car Rental:** CDP# 3075644 | Discount 7% off Base rates | Free Additional Driver | Unlimited Mileage

**Thrifty Car Rental:** CDP# 3075647 | Discount 7% off Base rates | Free Additional Driver | Unlimited Mileage

## Hotel and Hospitality

**Hyatt Group:** Corporate Code 225686 | 15% Discount on all participating Hyatt Group Hotels

Enter you're the corporate code under Special Rates-Corporate or Group code.

**IHG Group:** Corporate Code 787101128 | 7% Discount on all participating IHG Hotels

**Choice Group:** Corporate Code 00746710 5% Discount on all participating Choice Hotels Group

## Residential Services

**Sherwin Williams:** Corporate Account# 7901-4243-4 Upto 60% off

**Mattress Firm:** Corporate Account#13081634 Upto 65% off
Please reach out to Ashok Kolla to place order

## Automobile

**Discount Tires:** Corporate Account 63928 10% Discount on All tires Price match guaranteed.

**Mavis Tires:** Corporate Account 12956 15% Discount on Tires, Brakes & Other Services | Price match guaranteed.

**Jiffy Lube:** Corporate Account 13081634 15% off oil changes

**Valvoline:** Corporate Account P4083246 15% off oil changes, and car services | Tax Exempt

**Take 5:** Corporate Account 172285 25% off on all services | Extra 5% off before 9 AM and afer 5PM Additional 5% off Ancillary items

**NAPA Autoparts:** Corporate Account 18776 Upto 30% off car parts and accessories Tax Exempt